www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 బుధవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 04, డిసెంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 185, పేజీలు: 12, వెల: రూ.5/-




పంచాయతీరాజ్

## చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోత విధించే అవకాశం
- త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా

హైదరాబాద్,డిసెంబర్3(వెలుతురు): తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్ధతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీరాజ్ మిగతా..2లో

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్3(వెలుతురు): తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, మిగతా..3లో






## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ

చండీఘడ్,డిసెంబర్3(వెలుతురు): రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలస మిగతా..2లో

ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై

## సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

- తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ



హైదరాబాద్,డిసెంబర్3(వెలుతురు): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ మిగతా..2లో



2లో

## గవర్నర్‌ను కలిసిన మంత్రులు





## హైదరాబాద్ అభివృద్ధి మా లక్ష్యం

- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్‌దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:

దేశంలో ముఖ్య నగరాలైన ఢిల్లీ, ముంబయ్, చెన్నై, బెంగుళూరు, కోల్‌కతా నగరాలు వాయు, భూమి, నీటి కాలుష్యాలతో అతలాకుతలమవుతున్న అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని అలాంటి ప్రమాదాలు హైదరాబాద్ నగరానికి రాకుండా అభివృద్ధికి ఒక క్రమపద్ధతిలో బాటలు వేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను హెచ్‌ఎండీఏ మైదానంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరంలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ గా ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని ప్రధాన నగరాలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులను గమనించే మూసీ నదిని ప్రక్షాళన చేయాలని, నదికి పునరుజ్జీవం చేయాలని సంకల్పించాం. వరదలొస్తే నగరంలో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచే పరిస్థితి వచ్చింది. అందుకే నగరంలో 141 ప్రాంతాల్లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ కడుతున్నామన్నారు,భవిష్యత్తరాలకు ఒక అద్భుతమైన హైదరాబాద్ నగరాన్ని అందించాలి. అప్పుడే నగరం ప్రపంచ పెట్టుబడులకు మిగతా..2లో

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

హైదరాబాద్,డిసెంబర్3(వెలుతురు): భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా మిగతా..2లో

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించండి : మంత్రి ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:



మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో మంగళ వారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యల పై వినతులు స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ , కొన్ని ్యలకు వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోన్నారు. అలాగే మరికొన్ని సమస్యల పై అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించడం జరిగింది. ప్రజావాణిలో వస్తున్న వినతులు మిగతా..2లో

## ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 03: ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వము పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఎన్నో కష్టనష్టాలను ఉంచుకొని జీవనం గడుపుతున్న దివ్యాంగులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు లిస్వయం ఉపాధి పొందేందుకు వీలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని దీని కోసం ప్రభుత్వమే చొరవ చూపాలని ఆయన అన్నారు మీరు చూశారో లేదో నేను అసెంబ్లీలో తొలిసారిగా దివ్యాంగుల గురించి ప్రస్తావన తెచ్చానని ఆయన మిగతా..2లో

లక్ష కేసులు పెట్టినా సరే ప్రజా కోర్టులో

## నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు



హైదరాబాద్, డిసెంబర్ 3 (వెలుతురు): సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్యస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను మిగతా..2లో

## అప్పు ఇచ్చిన వ్యక్తి దారుణ హత్య



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 3:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్య లత లో మంగళ వారం డబ్బుల విషయంలో గొడవ జరిగి కాశీరావు అనే వ్యక్తి హత్య కు గురైన సంఘటన జరిగింది. ఈ సంఘటన కు సంబంధించి హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ తెలిపిన సమాచారం ప్రకారం శేఖర్ అనే వ్యక్తికి మృతుడు కాశీరావు 4 లక్షల రూపాయల అప్పు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అప్పు విషయమై కాశీరావు శేఖర్ ఇంటి పై అంతస్తు లోకి వెళ్లిన సమయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇద్దరూ ఒకరినొకరు కొట్టుకున్నారు, ఇదే క్రమంలో కాశీరావు హత్య జరిగినట్లుగా అనుమానిస్తున్నామని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ హత్య సంఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన మంత్రులు

- ఈ నెల 5 న ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం
- కార్య క్రమానికి అతిథిగా ఆహ్వానించిన మంత్రులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:**
రాజ్ భవన్ లో మంగళ వారం నాడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,సీతక్క లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 5 వ తేది ఇందిరా మహిళా శక్తి బజార్ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ ను ఆహ్వానించిన మంత్రులతో పాటు గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం లు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించండి : మంత్రి ప్రభాకర్

**మొదటి పేజీ తరువాయి..**
సమస్య పరిష్కారం త్వరితగతిన జరగాలని మంత్రి ప్రభాకర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రజా పాలనలో తమ ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తుందని ప్రభాకర్..ప్రజావాణి కార్యక్రమంలో వస్తున్న వినతులు సమస్య పరిష్కారం త్వరితగతిన జరగాలని అధికారులను ఆదేశించిన మంత్రి ప్రభాకర్ అలాగే ఈ సందర్భంగా భూ సమస్యలు,ల అండ్ ఆర్డర్ కేసుల వినతులు స్వీకరించిన మంత్రి ప్రభాకర్. సిరిసిల్ల జిల్లా లో తమ పై అక్రమంగా నమోదైన కేసుల పై మంత్రి దృష్టికి మహిళ తీసుకురాగా వెంటనే సిరిసిల్ల ఎస్పీ తో మాట్లాడిన మంత్రి ప్రభాకర్ సమస్య పరిష్కారానికి చొరవ చూపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి ,ప్రజావాణి నోడల్ ఆఫీసర్ సెర్ప్ సీఈఓ దివ్య ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి..**
అన్నారు జిల్లా పాలనాధికారి సైతం మానవత దృక్పథంతో అనేక పనులు చేసి పెడతారని ఇలాంటి అధికారి రావడం మన అదృష్టమని ఆయన అన్నారు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించని కృషి చేస్తానని ఆయన అన్నారు.

## లక్ష కేసులు పెట్టినా సరే ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు

**మొదటి పేజీ తరువాయి..**
సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పోస్టు పెడితే సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి..**
దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపర చాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలకు భద్రపరిచే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్టం సమగ్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మీరావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరీఖా, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

**ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్**

**అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు**

**న్యూఢిల్లీ,డిసెంబర్3(వెలుతురు):** గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్లుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్ పడేస్తున్నాయి. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్‌ను పేల్చేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబుతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

# పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

**మొదటి పేజీ తరువాయి..**
బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు. అతి తక్కువగా నాగంగాపురం (4 ఎంపీటీసీలు) వంగర (4 ఎంపీటీసీలు), పస్రి (5 ఎంపీటీసీలు), తాడేపల్లి (5 ఎంపీటీసీలు),అదిలాబాద్ (5 ఎంపీటీసీలు) పాద్మానగర్ (5 ఎంపీటీసీలు) ఉన్నారు. అయితే ప్రతీ మండలానికి కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండేలా పంచాయత్ రాజ్ చట్టంలో మార్పులు తీసుకురానున్నారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

**మొదటి పేజీ తరువాయి..**
పాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు.

దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసి ప్రధాని మోదీ

**చండీఘడ్,డిసెంబర్ 3 (వెలుతురు):**
నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.
డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

**మొదటి పేజీ తరువాయి..**
నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది.



ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఎఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు.
అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.



# హైదరాబాద్ అభివృద్ధి మా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి..**
వేదిక అవుతుంది. ప్రపంచ పటంలో ఒక అద్భుతమైన నగరంగా నిలబడుతుందని సిఎం తెలిపారు. మనం బాగుపడటానికి ఎవరో వస్తారని చూసుకుంటూ కూర్చుంటే ఈనగరంవరదలతో ముంచెత్తుతుంది. కాలుష్యం కోరల్లో చిక్కుకుంటుంది. నాలాల ఆక్రమణలను తొలగించాలి. మూసీని ప్రక్షాళన చేయాలి. పారిశ్రామిక కాలుష్యాలు మూసీలో కలవకుండా నియంత్రించాలని సిఎం అధికారులను కోరారు,చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించుకున్న చోట ఆక్రమణలను తొలగించడానికి హైడ్రా పనిచేస్తుందన్నారు,రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షించే తెలంగాణకు మణిహారంగా 35 వేల కోట్ల రూపాయలను వెచ్చించి 360 కిలోమీటర్ల పొడవున రీజినల్ రింగ్ రోడ్డును చేపట్టాం. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించి రీజినల్ రింగ్ రోడ్డును పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు మధ్యన రేడియల్ రోడ్లు వేయడానికి 15 వేల కోట్ల రూపాయల వ్యయం చేయగలిగితే తద్వారా 60 శాతం తెలంగాణను అభివృద్ధి బాటన పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు

## రాష్ట్ర వన్య ప్రాణుల బోర్డు చైర్మన్ సిఎం రేవంత్ రెడ్డి

**- బోర్డు లో 29 సభ్యులు. వీరిలో ఎంఎల్ ఏ లు, అటవీ శాఖ అధికారులు- పర్యావరణ వేత్తలు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:**
తెలంగాణ రాష్ట్ర వన్య ప్రాణుల బోర్డు కు సంబంధించి ప్రభుత్వం నూతన కమిటీని ప్రకటించింది. ఈ కమిటీ కి సంబంధించి చైర్మన్ గా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉండనుండగా ,వైస్ ఛైర్మన్ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఉంటారు. అలాగే ఈ వన్య ప్రాణుల బోర్డు ఏర్పాటు లో సభ్యులు గా ఎంఎల్ ఏ లు వెడ్మ బొజ్జు, మురళీ నాయక్,పాయం వెంకటేశ్వర్లు,వంశీ కృష్ణ లుండగా వీరితో పాటుగా అటవీ శాఖ అధికారులు, పర్యావరణ నిపుణులు మొత్తమంగా 29 మంది సభ్యులు ఉంటారు.

### ఇబ్రహీం పట్నంలో పెద్ద మార్కెట్

ఇబ్రహీంపట్నంలో 250 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు అందులో కూరగాయలు, ఫ్రూట్ మార్కెట్, డెయిరీ, పౌల్టీ, మీట్ ప్రొడక్ట్స్ సదుపాయాలు ఉంటాయని వీటికి అనుబంధంగా కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తమన్నారు.

### ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు

ముచ్చర్ల ప్రాంతంలో 40 నుంచి 50 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించాం. 1 ఏప్రిల్ – 30 నవంబర్ 2023 ఆరు నెల్లతో పోల్చితే 1 ఏప్రిల్ – 30 నవంబర్ 2024 కాలంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ 29 శాతం పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు,రాజధాని హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు, ప్రపంచ పర్యాటకులను ఆకర్షించాలంటే మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి నుంచి నీటిని తరలింపు, మూసీ ప్రక్షాళన చేయకతప్పదు. ఈ ప్రాజెక్టులన్నింటికీ రాబోయే 4 సంవత్సరాల్లో లక్షన్నర కోట్ల రూపాయలు కావాలన్నారు. హైదరాబాద్ నగరమే మన ఆదాయం. ఆత్మగౌరవం. నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం. ఆ ప్రణాళికల ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు తీసుకొచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# మూసికి పునర్జీవం- ప్రజలకు జీవన ప్రమాణాలు: ఉప ముఖ్యమంత్రి భట్టి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:**
హైదరాబాద్ నగరం గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునర్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,

హైదరాబాదు నగరాన్ని ప్రపంచం ఆకర్షించే విధంగా పర్యాటకంగా, అందంగా, ఆహ్లాదకరంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు,

ప్రపంచంలో ఏ నగరానికి వెళ్లిన నగరం మధ్యలో నుండి ప్రవహిస్తున్న నదులను పర్యాటకంగా ఆహ్లాదకరంగా ఆనందంగా ఆరోగ్యంగా అభివృద్ధి చేసుకొని జీవ నదిగా అక్కడి ప్రభుత్వాలు మార్చుకుంటున్నాయని భట్టి విక్రమార్క గుర్తు చేశారు,

హైదరాబాద్ నగరానికి మూసి నది అంది వచ్చిన వరం దానిని



బాగు చేసుకుందాం.మూసి పునర్జీవం విషయంలో ప్రజా ప్రభుత్వం వెనకడుగు వేయదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు,ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాల కార్యక్రమలలో భాగంగా ఎన్టీఆర్? మార్గ్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద మున్సిపల్? అడ్మినిస్ట్రేషన్ అండ్? అర్బన్? డెవెలప్?మెంట్? విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హైదరాబాద్ రైజింగ్" ఉత్సవాలలో పాల్గొన్ని భట్టి విక్రమార్క మాట్లాడురు.మూసి పరివాహక ప్రాంతంలో ఉండే పేద ప్రజలు అంటే ఎందుకు ప్రతిపక్షాలకు చిన్న చూపు.

ప్రజలను మభ్య పెట్టడానికి ఒక రోజు మూసి తీరంలో నిద్ర చేసి తర్వాత విలాసమైన ప్యాలెస్ లో ఉండటం సరికాదు ఒక్కరోజు కాదు నువ్వు, నీ కుటుంబం గుడిసె వేసుకొని జీవించి చూపించు అని భట్టి విక్రమార్క అన్నారు,మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజల జీవితాలు బాగుపడటం బీఆర్ఎస్ & బీజేపీ పార్టీల నాయకులకి ఇష్టం లేదని భట్టి విక్రమార్క విమర్శించారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్

**- తన సోదరుడి కుమార్తె వివాహ వేడుక కు ఆహ్వానం అందించిన తలసాని**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 3:
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం జూబ్లీహిల్స్ సిఎం నివాసంలో సనత్ నగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తన సోదరుడి కూతురు వివాహ ఆహ్వానపత్రికను తలసాని శ్రీనివాస్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ వివాహ వేడుకలో తప్పక పాల్గొనాలని సిఎంను ఆయన కోరారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు

**తొన్నుపనూరి శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:
శ్రీకాంత్ చారి వర్దంతి సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బి.ఆర్.ఎస్. వి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొన్నుపనూరి. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారు నవంబర్ 29 నాడు ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తుండగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉద్యమం ఆగిపోయేల సీమాంధ్ర నాయకులు కుట్ర చేస్తున్నారని గ్రహించి, నా చావుతో అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలనే ఆకాంక్షతో ఎల్బీనగర్ చౌరస్తాలో పెట్రోల్ పోసుకొని తన ఒంటిని కాల్చుకొని, ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ మలిదశ తొలి ఉద్యమ విద్యార్థి నాయకుడు శ్రీకాంత్ చారి అని గుర్తుచేశారు. ఈ రాష్ట్ర ఏర్పాటులో మీ త్యాగం మరువలేనిదని ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వేల్పులకొండ వెంకటేష్, కాటం. శివ, రవికిరణ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 03:
ఆదిలాబాద్ పట్టణంలోని స్పిన్నింగ్ మిల్ వద్ద ప్రారంభించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ సూచించారు మంగళవారం



బ్రిడ్జి దగ్గర జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి సంబంధిత గుత్తిదారుతో మాట్లాడారు ఓవర్ బ్రిడ్జి కాకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు భూ సేకరణ కూడా పూర్తి చేసి గడువు లాగా పనులు కంప్లీట్ చేయాలని ఆయన అన్నారు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జోగు రవి. అశోక్ రెడ్డి తదతరులు ఉన్నారు..

## జి.ఎస్.ఐ. స్టాల్‌ను ప్రారంభించిన అసిత్ సాహా, డైరెక్టర్ జనరల్, జి.ఎస్.ఐ

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:
శ్రీ. అసిత్ సాహా, డైరెక్టర్ జనరల్, జి.ఎస్.ఐ స్టాల్ ను హైటెక్స్ వేదిక గా జరుగుతున్న జియోస్మార్ట్ ఇండియా2024 ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్ లో ఏర్పటుచేసిన విభిన్న భూవిజ్ఞాన మరియు భౌగోళిక అద్భుతమైన ప్రదర్శన వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశాడు మరియు మరియు అధికారుల బృందాన్ని అభినందించచారు.



డా. ఎస్. రవి, డిడిజి & హెచ్ఓడి, జి.ఎస్.ఐ శిక్షణా సంస్థ స్టాల్ లోని పోస్టర్లు మన దేశపు స్థిరమైన అభివృద్ధి మరియు ఆత్మనిర్భర్ భారత్ కు జి.ఎస్.ఐ యొక్క సహకారాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిత్ సాహా, డైరెక్టర్ జనరల్, జి.ఎస్.ఐ మరియు డా. ఎస్. రవి, డిడిజి & హెచ్ఓడి, జి.ఎస్.ఐ శిక్షణా సంస్థతో పాటు డిడిజి లు, డైరెక్టర్లు, సీనియర్ జియాలజిస్ట్ లు అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు అని డా. మల్లేష్ గంజి, ప్రజా సంబంధాల అధికారి తెలిపారు.





## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటి**

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:
"పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రకృతి వనరులు కలుషితం కాకుండా చర్యలు చేపడుదాం! హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జే.వెంకటి అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్రకృతిని కాపాడుకోవాలన్నారు,
వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని డాక్టర్ జే.వెంకటి అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ కలుషిత నివారణ దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతూ, మానవులు కలుషిత వాతావరణం నకు కారణమవుతున్నారని, జీవ వైవిధ్యము మధ్య అపారమైన అసమానతలు ఏర్పడుతున్నాయని, దీని మూలంగా మనుషులు జంతువులు విపరీతమైన ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, భవిష్యత్తు తరాలకు ఇది అనర్థాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసినారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి అన్నారు,
డీజిల్ పెట్రోల్ వాహనముల వినియోగం ద్వారా వాతావరణం కాలుష్యం అవుతుందని, నిలువలు తగ్గి పెట్రోలు డీజిల్ కొరత ఏర్పడుతుందన్నారు. పర్యావరణంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని, చెట్లను నరికి వేయవద్దని అడవులను అడవులను సంరక్షించాలని కోరారు.
మానవ, జంతు వ్యర్థాలను శాస్త్రీయంగా పర్యావరణ హానికలుగాకుండా పారవేయాలి అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల, సంచులు వినియోగము తగ్గించాలని, వస్త్ర సంచులను వాడాలన్నారు.



విద్యుత్తు వినియోగము అవసరం మేరకే ఉపయోగించాలని, విద్యుత్ వాహన పర్యావరణముపై, వాతావరణ కలుషితముపై ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించి, ఆచరించుటకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందిచే ప్రపంచ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్



ఆశ్రిత రెడ్డి, కార్యాలయం పరిపాలనాధికారి శ్రీ సునీల్ కుమార్, గణాంక అధికారి మహమ్మద్ ఒమర్ బీన్ సలేహ్, డిప్యూటీ మీడియా అధికారి అంజయ్య గౌడ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రాణత్యాగాలతోనే తెలంగాణ

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 03:
తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు తమ ప్రాణాలను త్యాగం చేయడం వల్లే నేడు తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునేలా ఆదేశాలిచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఆనాడు అంబేద్కర్ గారిని ఎన్నికల బరిలో నిలబెట్టి ఓడగొట్టినట్టే ఇక్కడ శ్రీకాంత్ చారి తల్లిని ఎన్నికల్లో పోటీ చేసేలా చేసి ఓడించారని ఆయన గుర్తు చేశారు బీసీలు సమైక్యంగా ఉంటేనే ఆశించిన గమ్యానికి చేరుకుంటామని ఆయన అన్నారు ఎన్నికల ముందు ఓట్ల కోసం పార్టీలు మేనిఫెస్టోలో అనేక పథకాలను పెడతారని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కాగితాలకే పరిమితం చేస్తున్నారని ఆయన అన్నారు బీసీలను పట్టించుకోకపోవడం వల్లే గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం అదే వైఖరిని కొనసాగిస్తే మీరు అలాంటి పరిస్థితిని



ఎదుర్కోవాల్సి వస్తుందని తాను కాంగ్రెస్ పార్టీని హెచ్చరించినట్లు ఆయన తెలిపారు కుల గణన తర్వాత సంఖ్యాపరంగా బీసీలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు కార్యక్రమంలో నాయకులు చిక్కాల దత్తు. కలాల శ్రీనివాస్



నర్సింగ్ కిష్టయ్య స్వామి ప్రమోద్ ఆకుల ప్రవీణ్ ముకుందరావు అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాలేరుకు తీపి కబురు...!

- మంత్రి పొంగులేటి చొరవతో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల రూపాయల నిధుల విడుదల
- జీవో విడుదల చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ బి. వెంకటేశం
- మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పై పాలేరు ప్రజల హర్షం

పాలేరు వెలుతురు డిసెంబర్ 03: పాలేరు ప్రజలకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో తీపి కబురును అందించారు. ఆయన చొరవతో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల 60 లక్షల రూపాయల నిధుల విడుదల చేస్తూ తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం మూడు రోజుల రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి గెలిచి మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే ఈ జీవో వెలువడటం విశేషం. తొలి ఏడాదిలోనే నియోజకవర్గానికి కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తూ రావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో అన్ని నియోజకవర్గాల్లో కెల్లా పాలేరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలుపుతూ వస్తున్నారు. ఇదే తరుణంలో గత ప్రభుత్వంలో ఏళ్లుగా కలగా ఉన్న



ఇంజనీరింగ్ విద్యార్థుల కలను సాకారం చేస్తూ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల పాలేరు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**మొదటిపేజీ తరువాయి..**
వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో



సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్‌కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్ కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.



# సంపాదకీయం

## బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా..

బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరా లు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం.బాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు



జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదం డ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది.

మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి.

మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి..

ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

## 80 శాతం పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ – సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80–90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన



తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐటి ముంబయి, ఐఐటి ఖరగ్‌పూర్‌లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80–90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్‌సి, ఒక శాతం ఎస్‌టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు. 1 ఐఐటిలో 80 శాతం జనరల్ కేటగిరీ, 6 శాతం ఎస్‌సి, 1.6 శాతం ఎస్‌టి, 11.2 శాతం ఓబిసి, ఇబిసి, వికాలాంగుల కోటాలకు చెందిన అధ్యాపకులు ఉన్నారు. మొత్తంగా ఐఐటిల్లో గానీ, ఐఐఎంల్లో గానీ ఇంచుమించుగా ఇదే గణాంకాలు ఉన్నాయి.

దేశవ్యాప్తంగా ఐఐటి, ఐఐఎంలన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా చెప్పలేమని ఆర్‌టిఐ పేర్కొంది. పాట్నా ఐఐటి అధ్యాపకుల్లో 38 శాతం ఓబిసి, ఎస్సీలు 22 శాతం, ఎస్‌టిలు 13 శాతం, జనరల్ కేటగిరీ 12 శాతం మందే ఉన్నారు. భిలారు, ఇండోర్ ఐఐటిల్లో 50 శాతం మంది జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. జమ్మూలో 51 శాతం జనరల్ కేటగిరీ, 19 శాతం ఎస్‌సి, 5 శాతం ఎస్‌టి, 23 శాతం ఓబిసి, 2 శాతం ఇతర కేటగిరీలకు చెందిన వారు అధ్యాపకులుగా ఉన్నారు. ఏడు ఐఐఎంల్లో 256 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్‌టిఐ డేటా తెలిపింది. ఈ పోస్టుల్లో ఓబిసి కేటగిరీకి చెందినవి 88, 54 ఎస్‌సి, 30 ఎస్‌టి కేటగిరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఐఐటిల్లో 1,557 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 451 ఓబిసి, 234 ఎస్‌సి,, 129 ఎస్‌టి పోస్టులు ఉన్నాయని ఆర్‌టిఐ తెలిపింది.

# 'సీజ్ ద షిప్'

## -తరువాత ఏం జరిగింది? సీజ్ అయిందా?




ఏపీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ సినిమాటిక్ డైలాగ్ 'సీజ్ ద షిప్..' తెలుగు నాట ఐదు రోజులుగా హాల్ చల్ చేస్తోంది. కాకినాడ యాంకరేజీ పోర్టులో బియ్యం తరలింపు కోసం సిద్ధమైన పనామా దేశానికి చెందిన 'స్టెల్లా ఎల్' అనే షిప్‌ను సీజ్ చేయాలంటూ ఉపముఖ్యమంత్రి ఆదేశించిన తర్వాత 'సీజ్ ద షిప్' అనే మాట ట్రెండ్ అయ్యింది. అయితే, స్వయంగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించి నప్పటికీ అధికారులు ఆ షిప్‌ను ఇంకా ఎందుకు సీజ్ చేయలేదు? మరో దేశానికి చెందిన షిప్‌ను సీజ్ చేసే అధికారం రాష్ట్ర అధికారులకు ఉంటుందా? తనకు సంబంధం లేని శాఖలో పవన్ జోక్యం చేసుకున్నారా? అసలు అలా పోర్టులోని నౌకలో తనిఖీలు చేసే అధికారం మంత్రులకు, ప్రజాప్రతి నిధులకు ఉంటుందా? కాకినాడ పోర్టును స్మగ్లింగ్‌కు అడ్డాగా మార్చేశారు . ఇక్కడి నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? తీరప్రాంతంలో అక్రమ రవాణాను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైతే దేశ భద్రతకే ముప్పుగా మారుతుంది. భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు అక్రమంగా దేశంలోకి రావని గ్యారంటీ ఏంటి?' అని అధికారులను ప్రశ్నించిన పవన్ కల్యాణ్.. 'సీజ్ ద షిప్' అని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఆ షిప్‌ను సీజ్ చేయడంతో పాటు, ఈ బియ్యం రవాణా వెనుక ఎవరున్నారో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అయితే పవన్ అదేశించినట్టుగా ఏమీ జరగలేదు. ఆయన పర్యటన తర్వాత అధికారులు మిన్నకుండిపోయారు. ఏం చేయాలో తెలియకో లేక నిబంధనల వల్లనో, ఇంకేదైనా కారణం వల్లనో ఏమో గానీ.. షిప్‌ను సీజ్ చేయడం మాట అటుంచి ఆ రేషన్ బియ్యాన్ని కూడా సీజ్ చేయలేకపోయారు. 'ఇంకా షిప్ సీజ్ చేయలేదు. అందులో పీడీఎస్ బియ్యం పట్టుబడటంతో పౌర సరఫరాల శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు.

కస్టమ్స్ అధికారులతో మాట్లాడుతున్నారు. ఇది కస్టమ్స్ నోట్ఫిడ్ పోర్టు కాబట్టి వాళ్లే నిర్ణయం తీసుకోవాలి' అని కాకినాడ పోర్టు అధికారి ఒకరు తెలిపారు. ఐతే, తీరంలోకి వచ్చి.. ఇక్కడి నిబంధనలను అతిక్రమించిన ఏ షిప్‌నైనా సీజ్ చేసే అధికారం మన పోర్టు అధికారులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అధీనంలోని పోర్టులకు, స్టేట్ పోర్టులకు పోర్టు ఆఫీసర్ బాధ్యులుగా ఉంటారు. కేంద్రం పరిధిలోని పోర్టులకు హార్బర్ మాస్టర్ ఉంటారు. ఇండియన్ పోర్ట్స్1908 యాక్ట్ ప్రకారం.. నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసే ఏ దేశపు షిప్‌నైనా సీజ్ చేసే అధికారం వారికి ఉంటుంది. ఎందుకంటే ఆ షిప్ మన తీరంలో ఉంది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాహనం తెలంగాణలో ప్రమాదానికి కారణమైతే ఎలా కేసు నమోదు చేస్తారో ఇది కూడా అంతే. వాస్తవానికి స్టేట్ పరిధిలోని పోర్టు కాబట్టి మంత్రిగా పవన్ కల్యాణ్ పరిశీలించాలని భావిస్తే ముందస్తు సమాచా రం ఇవ్వాలి. ప్రయర్ నోటీసు ఇవ్వకుండా అలా తనిఖీలు చేసే అధికారం ఎవరికీ లేదు. ఏ పోర్టులోకి అయినా సరే నోటీసు ఇవ్వకుండా వెళ్లడానికి వీల్లేదు. రైట్ ఆఫ్ అడ్మిషన్ అనేది సాధారణంగా ఇస్తారు. కానీ ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఐతే, బియ్యం స్మగ్లింగ్ కిందకు రాదు, ఎగుమతుల కిందకే వస్తుంది. ప్రభుత్వ అనుమతి వచ్చే వరకూ ఆ షిప్‌ను పంపొద్దు. కాగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం మధ్యాహ్నం భేటీ అయిన తర్వాత ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

కాకినాడ పోర్టుకు ఐపీఎస్ కేడర్ స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంత్రులు అచ్చెన్నాయుడు, సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సోమవారం జరిగిన సమీక్షలో నిర్ణయించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. పోర్టులో ఉన్న ఆ షిప్‌ను ప్రభుత్వం అనుమతి వచ్చే వరకు పంపొద్దని ఆదేశాలిచ్చినట్టు స్పష్టం చేసింది.

019లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కాకినాడ పోర్టులో 41.12 శాతం వాటాను అరబిందో సంస్థకు కట్టబెట్టారని, ఆ తర్వాతే అక్కడి నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతులు భారీగా పెరిగాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోని చివరి మూడేళ్లలో కాకినాడ పోర్టు నుంచి రూ.48,537 కోట్ల విలువైన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేశారని మంత్రి చెప్పారు. 'కాకినాడ పోర్టు మీదే కూటమి ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దానికి కారణం ఉంది. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. అక్కడ ఏం జరుగుతోందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పకడ్బందీగా వ్యూహం రచించి ఆఫ్రికన్ దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెట్టారు. మన రాష్ట్రంలో గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగితే... ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ఒక్క కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి అయిన బియ్యం విలువే రూ. 48,537 కోట్లు అంటే బియ్యం మాఫియా ఏ విధంగా రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ కంపెనీ నుంచి అరబిందో రియాల్టీకి 41.12 శాతం వాటా బదిలీ అయ్యింది. అరబిందో కంపెనీ పోర్టు టేకోవర్ చేసిన తరువాత ఊహించని తీరిలో 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశారంటే ఏ మేరకు దందా జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని మనోహర్ అన్నారు.

# భారత్‌చైనా సరిహద్దులో ఉద్రిక్తతలు తగ్గేనా?

భారత్ 2019లో కశ్మీర్‌కు ప్రత్యేక హెూదా ఉపసంహరిస్తూ రాజ్యాంగంలో ని 370 అధికరణాన్ని రద్దు చేసినప్పుడు చైనా ఆ చర్యను యుఎన్ భద్రతా మండలిలో ఖండించింది. కశ్మీర్‌లో ఎక్కువ ఎత్తులోని లడఖ్ అంతర్భాగంగా ఉండేది. దానిలో కొన్ని ప్రాంతాలను చైనా తనవిగా చెప్పుకుంటున్నది, ఆ భూభాగాల్లో మొదటిదైన అక్సాయ్ చిన్ చైనా పరిపాలనలో ఉన్నది. కానీ, అది తనదని భారత్ వాదిస్తోందిబీ ఆ ప్రాంతంలో అధిక భాగం నివాసులు లేని ఎక్కువ ఎత్తైన బంజరు భూమి కానీ అంచులో కొంత మేరకు పచ్చిక భూములతో ఉన్నది. అది కశ్మీర్, టిబెట్, గ్జిన్‌జియాంగ్ కూడలిలో ఉన్నది, దాని మీదుగా చైనా గ్జిన్‌జి యాంగ్ టిబెట్ రహదారి వెళుతోంది.

సుదీర్ఘ కాలం ప్రతిష్టంభన అనంతరం తూర్పు లడఖ్‌లోను, అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ రంగంలోను సేనల ఉపసంహరణలో చైనా, భారత మిలిటరీలు గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి. ఉభయ దేశాల రక్షణ శాఖ మంత్రులు నవంబర్ చివరి వారంలో ఫలప్రదమైన సమావేశం నిర్వహించి, సరిహద్దులో ఉద్రిక్తతలు తగ్గింపునకు అంగీకరించారు. నాలుగు సంవత్సరాలకు పైగా ప్రతిష్టంభన అంతానికి భారత్‌తో సరిహద్దు ఒప్పందం అమలులో 'గొప్ప పురోగతి' సాధించినట్లు చైనీస్ మిలిటరీ నవంబర్ 23న వెల్లడించింది. రెండు దేశాల రక్షణ శాఖ మంత్రుల మధ్య ఇటీవలి సమావేశం సకారాత్మక మైనదని, నిర్మాణాత్మకమైనదని చైనా మిలిటరీ అభివర్ణించింది. అయితే, రెండు పక్షాలు ఒప్పందం వివరాలను వెల్లడించలేదు.

తూర్పు లడఖ్‌లో ఎల్‌ఎసి పొడుగునా గస్తీ, సేనల ఉపసంహరణపై భారత్ చైనా ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ధ్రువీకరించి, వివిధ ద్వైపాక్షిక చర్చల యంత్రాంగాల పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. గల్వాన్ లోయలో 2020లో ప్రాణాంతక మిలిటరీ సంఘర్షణ వల్ల దెబ్బతిన్న సంబంధాలను తిరిగి మామూలు స్థితికి తీసుకువచ్చే యత్నాలకు అది సూచిక అయింది. 2020లో సంఘర్షణ కొన్ని దశాబ్దాల్లో రెండు ఇరుగుపొరుగు దేశాల మధ్య అధ్వాన ఘర్షణగా మారింది. ఆ ఘర్షణలో కనీసం 20 మంది భారతీయ జవాన్లు, నలుగురు చైనా జవాన్లు మృతి చెందారు. 2019 అక్టోబర్ తరువాత మోడీ, జిన్‌పింగ్ బ్రిక్స్ కజాన్ సమ్మిట్ సందర్భంగా గత అక్టోబర్ 23న తమ తొలి ఇష్టాగోష్టి నిర్వహించారు.

ఉభయ నేతలు 2022లో బాలిలో జి20 సమ్మిట్‌లో విడిగా భేటీ అయ్యారు. కొన్ని నెలల అనంతరం, ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణకు ఆ సమావేశంలో వారు 'ఏకాభిప్రాయానికి' వచ్చినట్లు చైనా తెలియజేసింది. జోహన్నెస్‌బర్గ్‌లో 2023 బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా ఆ ఇద్దరు అధినేతలు కూడా లాంఛనప్రాయంగా భేటీ అయ్యారు. సేనల ఉపసంహరణకు, ఉద్రిక్తల తగ్గింపునకు ముమ్మరంగా కృషి చేయాలని వారు అంగీకరించారు. 2023లో కజక్‌స్తాన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సమ్మిట్ సందర్భంగా భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యిని కలుసుకుని, చర్చల స్థాయి పెంపునకు అంగీకరించారు.

భారత్ చైనా సంబంధాలు దశాబ్దాల పాటు ఉద్రిక్తతల ప్రభావానికి గురయ్యాయి సరిగ్గా నిర్వచించని, 3440 కిమీ నిడివి వివాదాస్పద సరిహద్దు అందుకు మూల కారణం. సరిహద్దు పొడుగునా నదులు, సరస్సులు, హిమ వర్షాలు తరచు సరిహద్దు రేఖలను మారుస్తుండేవి, దీనితో అనేక చోట్ల సైనికులు ముఖాముఖి తలపడుతుండేవారు, అది సంఘర్షణకు దారి తీస్తుండేది. ఆసియాలో వలసవాద విధానం చారిత్రక పర్యవసానాల, స్పష్టమైన చారిత్రక సరిహద్దు గుర్తింపులు లేకపోవడం వల్ల రెండు దేశాల మధ్య భూవివాదాలు తలెత్తుతుండేవి.

భారత్, చైనా 1962లో యుద్ధం చేశాయి. దానిలో భారత్ భారీ ఓటమికి గురైంది. అప్పటి నుంచి రెండు పక్షాల మధ్య పలు సంఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. చైనా సేనలు పశ్చిమాన లడఖ్‌లో భారతీయ సరిహద్దు కేంద్రాలపైన దాడి చేసి, తూర్పున మెక్‌మహాన్ రేఖను దాటాయి. సిక్కిం ప్రాంతంలో అంగీకృత సరిహద్దు ఉన్నప్పటికీ 1967లో ఆ ప్రాంతంలో స్వల్పంగా సరిహద్దు ఘర్షణ జరిగింది. 1987లోను, 2013లోను వాస్తవ నియంత్రణ రేఖలు (ఎల్‌ఎసి)పై సంఘర్షణలు జరిగే అవకాశాన్ని తప్పించారు. 2017లో భూటాన్, చైనా మధ్య సరిహద్దులో భూటాన్ నియంత్రిత ప్రాంతంలో వివాదం సమయంలో భారత్, చైనా జవాన్లకు గాయాల తరువాత ఆ రెండింటి మధ్య వివాదాన్ని జయప్రదంగా పరిహరించారు. 2020లో అనేక ఘర్షణలు చోటు చేసుకున్నాయి. అది 2020 జూన్‌లో అనేక మరణాలకు గాయాలకు దారి తీసింది.

భారత్ 2019లో కశ్మీర్‌కు ప్రత్యేక హెూదా ఉపసంహరిస్తూ రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దు చేసినప్పుడు చైనా ఆ చర్యను యుఎన్ భద్రతా మండలిలో ఖండించింది. కశ్మీర్‌లో ఎక్కువ ఎత్తులోని లడఖ్ అంతర్భాగంగా ఉండేది. దానిలో కొన్ని ప్రాంతాలను చైనా తనవిగా చెప్పుకుంటున్నది, ఆ భూభాగాల్లో మొదటిదైన అక్సాయ్ చిన్ చైనా పరిపాలనలో ఉన్నది. కానీ, అది తనదని భారత్ వాదిస్తోందిబీ ఆ ప్రాంతంలో అధిక భాగం నివాసులు లేని ఎక్కువ ఎత్తైన బంజరు భూమి కానీ అంచులో కొంత మేరకు పచ్చిక భూములతో ఉన్నది. అది కశ్మీర్, టిబెట్,



గ్జిన్‌జియాంగ్ కూడలిలో ఉన్నది, దాని మీదుగా చైనా గ్జిన్‌జియాంగ్ టిబెట్ రహదారి వెళుతోంది.

మరొక వివాదాస్పద భూభాగం ఒకప్పుడు ఈశాన్య సరిహద్దు సంస్థ (నీఫా)గా పేర్కొన్న ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్‌గా ఉన్న ప్రాంతంలో మెక్‌మహాన్ రేఖకు దక్షిణంగా ఉన్నది. దానిని భారత్ పాలిస్తోంది, కానీ చైనా తనదిగా పేర్కొంటుంటుంది. 1914 సిమ్లా కన్వెన్షన్‌లో భాగంగా బ్రిటిష్ ఇండియా, టిబెట్ మధ్య మెక్‌మహాన్ రేఖపై ఒప్పందం జరిగింది, అయితే, చైనా దానిని ఎన్నడూ ధ్రువీకరించలేదు. చైనా మెక్‌మహాన్ రేఖ ఒప్పందాన్ని తిరస్కరిస్తున్నది, సిమ్లా కన్వెన్షన్‌పై సంతకాలు జరిగినప్పుడు టిబెట్ స్వతంత్ర దేశం కాదని చైనా వాదిస్తోంది.

గ్రేట్ బ్రిటన్, చైనా, టిబెట్ మధ్య సిమ్లా కన్వెన్షన్ 1913, 1914లో సిమ్లాలో చైనా రిపబ్లిక్, టిబెట్, గ్రేట్ బ్రిటన్ ప్రతినిధులు సంప్రదింపులు జరిపిన టిబెట్ హెూదాకు సంబంధించిన అస్పష్టమైన సంధి. టిబెట్‌ను 'ఔటర్ టిబెట్', 'ఇన్నర్ టిబెట్'గా విభజించాలని సిమ్లా కన్వెన్షన్ ప్రతిపాదించింది. సుమారుగా ఉత్సాంగ్, పశ్చిమ ఖామ్‌తో కూడిన ఔటర్ టిబెట్ 'చైనా ఆధిపత్యం కింద లాసాలో టిబెట్ ప్రభుత్వం అధీనంలో' కొనసాగుతుంది, కానీ, దాని పరిపాలనలో చైనా జోక్యం చేసుకోదు. సుమారుగా అందో, తూర్పు ఖామ్‌తో సమానమైన 'ఇన్నర్ టిబెట్' చైనా ప్రభుత్వం పరిధిలో ఉంటుంది. టిబెట్, చైనా మధ్య సరిహద్దును, టిబెట్, బ్రిటిష్ ఇండియా మధ్య సరిహద్దును కూడా కన్వెన్షన్ నిర్వచించింది. రెండవది మెక్‌మహాన్ రేఖగా పరిగణన పొందింది.

మిలిటరీ వివాదం కూడా రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను దెబ్బ తీసింది. దేశంలో చైనా పెట్టుబడులపై తన నిశిత పరిశీలనను ఢిల్లీ హెచ్చించింది, టిక్‌టాక్ సహా పాప్యులర్ చైనా యాప్‌లు పెక్కింటిని నిషేధించింది. చైనాకు సరాసరి విమాన సర్వీసులను కూడా భారత్ నిలిపివేసింది. చైనీస్ సంస్థల పెట్టుబడులపై పరిశీలనను భారత్ కట్టుదిట్టం చేయడమే కాకుండా పెద్ద ప్రాజెక్టులను నిలిపివేసింది. సరిహద్దు సంఘర్షణల దరిమిలా చైనీస్ పెట్టుబడులను భారత్ నిశితంగా పరిశీలిస్తుండడం వల్ల ఆటోమొబైల్, బ్యాటరీ తయారీ సంస్థ బివైడి ఆటో కంపెనీ లిమిటెడ్, గ్రేట్ వాల్ మోటార్ వంటి చైనీస్ బహుళ జాతీయ తయారీ సంస్థల నుంచి బిలియన్ల డాలర్ల మేరకు పెట్టుబడులు మళ్లాయి. అయినప్పటికీ, 2020 సరిహద్దు ఘర్షణ దరిమిలా చైనా నుంచి భారత్ దిగుమతులు 56 శాతం మేర పెరిగాయి. బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు 85 బిలియన్ డాలర్లకు దాదాపుగా రెట్టింపు అయింది. చైనా ఇప్పటికీ భారత్‌కు సరకుల వనరుగా ఉంటున్నది, నిరుడు అతి పెద్ద పారిశ్రామిక ఉత్పత్తుల సరఫరాదారుగా ఉన్నది.

ప్రభుత్వం, ఆర్మీ చెబుతున్నదానికి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని రక్షణ పరిశీలకులు అంటున్నారు. భారత్ చైనా మధ్య కుదిరిన ఒప్పందం 2020 ముందునాటి ప్రాంతంలో ఉన్న యథాతథా స్థితికి తిరిగి వెళ్లడం కిందకు రాదని ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. విదేశాంగ మంత్రిత్వశాఖ, ఆర్మీ చీఫ్ ప్రకటనల మధ్య విరుద్ధ వైఖరులు సదరు ఒప్పందంపై అనుమానాలకు కారణాలు అని పరిశీలకులు అంటున్నారు. ఉద్రిక్తతలు తగ్గలేదని, అది సేనల ఉపసంహరణ మాత్రమేనని రక్షణ పరిశీలకులు అనేక మంది చెప్పారు. అంటే దెప్సాంగ్, దెమ్చోక్‌లలో ఇక ఎంత మాత్రం ఘర్షణలు ఉండవన్నమాట. 2020లో తాము ఆక్రమించుకోవడానికి వచ్చిన ప్రాంతాన్ని చైనా ఖాళీ చేసిందని దాని అర్థం కాదు.

ఆ ప్రాంతాల్లో గస్తీకి భారత్‌ను వారు అనుమతించారని మాత్రమే దాని అర్థం. 2017లో డోక్లామ్ ప్రతిష్టంభన తరువాత చైనీస్ సైన్యం ఆ ప్రాంతంలో శాశ్వత ఉనికిని సాధించడం చూశాం. ప్రధాని సంక్షోభంలో సమర్థంగా వ్యవహరించారని, ప్రతిష్టంభన సంక్షోభం ఇప్పుడు ముగిసిందని, దాని వల్ల ప్రతిపక్షాల నుంచి రాజకీయ ఇరకాట స్థితిని ఆయన తప్పించుకోవచ్చునని ప్రత్యర్థులకు చూపడమే ఆ ప్రకటనకు కారణమని రాజకీయ పరిశీలకుల్లో ఒక వర్గం అంటున్నది. చైనా అసలు ఉద్దేశం గురించి ప్రతిపక్షాలు, ప్రజల భయాందోళనలు పరిహరిం చేందుకు, శక్తిమంతమైన పొరుగు దేశంతో వ్యవహరించడంలో మోడీ ప్రభుత్వ దౌత్యబలాన్ని చూపేందుకు చైనా ప్రభుత్వంతో సేనల ఉపసంహరణ ఒప్పందం పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించాలి.



## ఆశా కార్యకర్తలకు లెప్రసి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

**ఆశా కార్యకర్తల సమస్యలపై నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ళ, వెలుతురు డిసెంబర్ 3:** చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి పిహెచ్సిలో ఆశా కార్యకర్తలకు సర్వే చేసిన లెప్రసీ డబ్బులు వెంటనే చెల్లించి లెప్రసీ సర్వే చేయించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ లందరికీ లేప్రోసి సర్వే చేయాలని జిల్లా అధికారులు చెబుతున్నారు లేప్రోసి గురించి ట్రైనింగ్ ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి గతంలో లేప్రోసి సర్వే చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలి. ఆశా కార్యకర్తల సమస్యలపై రేపు జరగబోయే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్లోని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు మాత్రమే లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించారని కొన్ని జిల్లాలకు ఇప్పటికీ సర్వే డబ్బులు చెల్లించలేదని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందనవెల్లి పిహెచ్సి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పథకాల అమలులో ప్రభుత్వం విఫలం..

**- సీతరామ రాజు**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 3, వెలుతురు:** ఎన్నికలకు ముందు ప్రవేశ పెట్టిన పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతియ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సీతరామ రాజు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బీజేపి అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో



ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏమి చేశారాని విజయోత్సవాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మాయ మాటలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెకరేటరీ భాస్కర్ రెడ్డీ, డాక్టర్ వంశీ రెడ్డీ, గోపాల్ రావు, లలితరెడ్డీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## తొలివెలుగు రఘును కలిసిన జర్నలిస్టులు

**మెడిపల్లి, వెలుతురు:**
సీనియర్ జర్నలిస్ట్, ప్రజల కొరకుపోరాడే వ్యక్తి తొలివెలుగు రఘు పుట్టిన రోజును జర్నలిస్ట్ లు ఘనంగా నిర్వహించారు.. ఈ మేరకు మేడిపల్లి మండలం వెలుతురు పత్రికా రిపోర్టర్ తొట్ల హరీష్ గౌడ్ తోపాటు యుగెందర్ గౌడ్‌లు ఆయన ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.. అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించి సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీస్తూ ప్రజల పక్షాన నిలబడే నికార్సైన జర్నలిస్ట్ రఘు అని వారు పేర్కొన్నారు..



## వేగంగా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ నిర్మాణ పనులు

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 3:**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను మంగళ వారం నాడు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు బాచిరెడ్డి శాయి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు బార్ అసోసియేషన్ నిర్మాణ పనులపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, వేగంగా నిర్మాణ పనులు జరుగు తున్నాయని,అతి త్వరలోనే ఈ బార్ అసోసియేషన్ నిర్మాణపు పనులను పూర్తి చేసి చేసి నూతన సంవత్సరం లోపల ప్రారం భిస్తామని తెలిపారు. అలాగే నిర్మాణ పనులను పరిశీలనలో పాల్గొన్న కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సహకరిస్తున్న న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు పిల్లర్ శెట్టి శ్రీనాథ్ మరియు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సభ్యులకు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న బాచిరెడ్డి శాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి ఈశ్వర్ మరియు న్యాయవాదులు తూర్పునూరి వెంకటేశ్వర్లు ,గజ్జా సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బస్తీ దవాఖానాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం..

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 3 వెలుతురు:**
పేద ప్రజల ఆరోగ్యాలు బాగుండాలి అనే ఆకాంక్షతో ప్రజలకు మంచి వైద్యం అందుబాటులో ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు బస్తీ దవాఖానాలు సుస్థి పడేవిధంగా వ్యవహరిస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. మంగళవారం నియోజక వర్గంలోని బస్తీ దవాఖానాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలను చేశారు. దవాఖానాలలో రోగులను ఆసుపత్రి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా దవాఖాన డాక్టర్లతో మాట్లాడుతూ నెలవారీగా ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్యను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే 9 కృష్ణారావు మాట్లాడుతూ దవాఖానాలలో కనీసం బీపీ ,షుగర్ మాత్రలు లేకుండా టెస్టులు చేయడానికి పరికరాలు లేకుండా దయనీయమైన పరిస్థితులలో బస్తీ దవాఖానాలు ఉన్నాయన్నారు.

ప్రభుత్వమేమో సంవత్సర వేడుకలను జరుపుకుంటుందని ఏమి సాధించారని ప్రజలకు ఏమి చేశారని సంవత్సరంలోనే బస్తి దవాఖానాలుకి వచ్చేవారి సంఖ్య తగ్గడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమేనని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం వాళ్ల వైఖరిని మార్చుకొని ప్రజల కోసం పనిచేసే విధంగా ఉండాలని లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడు తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబిహ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్ అంబటి శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం..

**- కూకట్పల్లి బిజెపి నాయకులు...**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 3 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6 గ్యారంటీలను 66 వాగ్దానాలను ప్రకటించి, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న, పూర్తిస్థాయిలో ఏ ఒక్క గ్యారంటీని కూడ అమలు చేయక ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోనీ కెపిహెచ్బి 2వ రోడ్ ధనలక్ష్మి సెంటర్ నుంచి పాదయాత్ర చేపట్టి కేపీహెచ్బీ డివిజన్ పరిధిలోని 6వ ఫేస్ ఫోరమ్ మాల్ వరకు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల చేసిన మోసాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ పాదయాత్ర కొనసాగించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలతో ఆరు అబద్దాలను 66 మోసాలను చేసి గ్యారెంటీలని హామీలని, డిక్లరేషన్ లని రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిందన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామిక పాలనను అందిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు. పాలకుల పాలన ఏమాత్రం మారలేదని అన్నారు. భూములు, ఆడబిడ్డలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. హిందూ



దేవాలయాలకు కూడ రక్షణ లేకుండా పోయిందని , సొంత ఇంటి కలగానే మిగిలిపోయిందని తెలిపారు. మార్పు రావాలంటే రాష్ట్ర ప్రజల బ్రతుకు మారాలంటే ఈ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పాలన పోవాలని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ ఆర్షణపల్లి సూర్యారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్,కంచి మహేందర్ యాదవ్, కుమాంస్వామి, నియోజకవర్గంలోని రాష్ట్ర నాయకులు,జిల్ల నాయకులు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను కాపాడుకోవటం ప్రతి ఒక్కరి భాద్యత

**- చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి**

**తుర్కయంజాల్,వెలుతురు: డిసెంబర్ 03:**
నీటి వనరులను కాపాడుకోవటం ప్రతి ఒక్కరి నైతిక భాద్యత అని తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా 3వ రోజు విజయోత్సవ ర్యాలీని తుర్కయంజాల్ ఎక్స్ రోడ్ నుండి మాసాబ్ చెరువు వరకు చైర్ పర్సన్ అధ్యక్షతను కౌన్సిలర్లు, అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు. అనంతరం మాసాబ్ చెరువులో పెరుకపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బందితో కలిసి తొలగించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రజలు పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను నీటి వనరులలో వేయరాదన్నారు. చెరువుల పరిశుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడుందన్నారు. అనంతరం తొర్రూర్ ఫంక్షన్ హాల్లో పారిశుధ్య సిబ్బందికి రక్షక పరికరలైన రేడియం ఆప్రాన్స్,బ్లౌస్లు,




మాస్కులు, బూట్లు పంపిణీ చేశారు.

పారిశుధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్, కమీషనర్ కే. అమరెందర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కౌశిక ఐలయ్య, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నారని కవిత శేఖర్ గౌడ్, నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులకు పెన్షన్లు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే..

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 3 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ ని నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజక వర్గంలోని కే.పి.హెచ్.బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్లిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను, వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా



అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. జిహెచ్ఎంసి వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

వీలైతే రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్‌ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం..

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**

**కూకట్‌పల్లి డిసెంబర్ 3 వెలుతురు:**
పేద ప్రజలకు మంచి వైద్యం అందుబాటులో ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను పట్టించుకునే నాథుడు లేడని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆరోపించారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర్ నగర్ , బాగ్ అమీర్ లోని బస్తీ దవఖానాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆస్పత్రులలో రోగులను ఆసుపత్రి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ ధావఖానాల పరిస్థితి మరి అద్వానంగా మారిందన్నారు. గత పది నెలల నుండి హాస్పటల్లో మందులు లభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. బిపి, షుగర్, దగ్గు, జలుబు, జ్వరం కి సంబంధించిన మందులు కూడా ప్రభుత్వం ఇవ్వలేక పోతుందని అన్నారు. హాస్పిటల్ లోని డాక్టర్స్ కి స్టాఫ్ కి సరిగ్గా జీతాలు అందించలేకపోవడం, గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం అన్నారు. కెసిఆర్ పేద ప్రజలకు మంచి ఉద్దేశంతో ఎలాంటి కష్టం కలగకుండా ఉండాలని బస్తీ దావఖానాలు ఏర్పాటు చేశారని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



సమయానికి మందులు, న్యూట్రిషన్ కిట్లు అందజేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బస్తీ దవఖానాలను మూసివేసే పరిస్థితికి తీసుకొస్తుందని పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, జగదీష్ గౌడ్, బాబు, యాదగిరి,ఎర్ర లక్ష్మయ్య, సోమయ్య, రమేష్ రావు, సత్యనారాయణ, కొండలరావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్..

## నగదు, నగలు స్వాధీనం... నిందితులకు రిమాండ్..

**కూకట్‌పల్లి, డిసెంబర్ 3 వెలుతురు:** కూకట్ పల్లిలో ఇంటి దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా నిర్ధారించి అరెస్టు చేసిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, కూకట్పల్లి, జయ నగర్, శ్రీ సీతా ప్యాలెస్ లో నివాసముంటున్న కమాని మధుసూదన్ ఇంటిలో నిందితులు సంపంగి లక్ష్మణ్, గుమ్మడి నాగ శంకర్, గుమ్మడి మురళి వీరి కుమారులతో కలిసి ఇంటి దోపిడీకి పాల్పడ్డారు. నవంబర్ 28వ తేదీన సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బాధితుడు మధుసూదన్ రావు, ఇటీవలే బిడ్డకు జన్మనిచ్చిన తన పెద్ద కుమార్తెతో కలిసి మియాపూర్ కు వెళ్లి తిరిగి 29వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటికి వచ్చి చూడగా పడకగది తాళం పగలగొట్టి అల్మారా ను తెరిచి నిందితులు చోరీకి పాల్పడినట్లు గుర్తించాడు. ఈ మేరకు బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న కూకట్పల్లి పోలీసులు, సిసిఎస్ బాలానగర్ జోన్ తో కలిసి సీసీటీవీ ఫుటేజ్ లను ఉపయోగించి, 200 కెమెరాలను విశ్లేషించి నిందితులను పట్టుకున్నారు. వారి నుండి 80 తులాల బంగారు ఆభరణాలు, నగదు 2 లక్షలు, ముత్యాల వస్తువులు 175 గ్రాములు, వెండి వస్తువులు 157 గ్రాములు, 2 స్మార్ట్ ఫోన్లు, యమహా ఎఫ్ జెడ్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, డిసిపి క్రైమ్స్ నరసింహ, కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు, సిసిఎస్ ఏసిపి కలింగరావు, కూకట్పల్లి ఇన్స్పెక్టర్ ముత్తు, డి ఐ బి. వెంకటేశం ఆధ్వర్యంలో సిసిఎస్ బాలానగర్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు, ఎస్ ఐ లు సతీష్ రెడ్డి, గిరీష్, సిసిఎస్ ఎస్ ఐ పోచయ్య చేసిన కృషిని అభినందిస్తూ రివార్డులు అందజేయనున్నారు.

### బిఆర్ఎస్వి నాయకుల అక్రమ అరెస్టులతో

# విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు

**గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..**

**విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, విద్యార్థి నాయకులు**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కొణింటి మాణిక్ రావు సూచనల అనుగుణంగా "బిఆర్ఎస్వి గురుకుల బాట" కార్యక్రమానికి వెళ్తున్న బి.ఆర్.ఎస్వీ నాయకులను కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలో గల సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాల వద్దలో కోహీర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంధర్భంగా విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, విద్యార్థి నాయకులు మట్లాడుతూ అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని, విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం కోసం వెళ్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడినట్లు చరిత్రలో లేదని హితవు పలికారు. విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచి మంచి పౌష్టిక ఆహారంఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు జే .రవి కిరణ్ , బండి మోహన్, ఓంకార్, శివప్పా, మధు, ప్రణీత్ రెడ్డి, సందీప్ తదితరుల పాల్గొన్నారు.

### విమర్శలని ఖండించినంత మాత్రాన

# వ్యక్తిగతంగా నేను ఎవరికీ వ్యతిరేకం కాదు

**ఉజ్వల్ రెడ్డిని ఖండించిన విషయానికి గిరిధర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు...**

**అనవసరంగా ఆ విషయంలో వారి పేరు తీసుకోవడం చాలా బాధాకరం...**

**బీజేపీ మహిళా నాయకురాలు జ్యోతి పండాల్...**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీపై ఓ కార్యక్రమంలో చేసిన విమర్శలనీ ఖండించిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు, అనుచరులు కాల్ చేసి మీరు గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి లకు వ్యతిరేకంగా చాల బాగా మాట్లాడారని, మా సపోర్ట్ మీకు ఉంటుందని అనడం జరిగిందని బీజేపీ మహిళా నాయకురాలు జ్యోతి పండాల్ మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలియజేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం...నేను ఉజ్వల్ రెడ్డి చేసిన విమర్శలని ఖండించినంత మాత్రాన వారికి నేను వ్యతిరేకం కాదని, వారికే కాదు ఇంకా ఎవరికి కూడా నేను వ్యతిరేకం కాదని తెలియ జేస్తున్నాను అన్నారు. అలాగే నేను ఖండించిన విషయానికి గిరిధర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు కానీ ఈ విషయం లో వారి పేరు తీసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.

రాజకీయలోకి వచ్చినప్పటి నుండి నేను ఎప్పుడూ కూడా ఎవరి పైన కూడా వ్యక్తిగత విమర్శలు చేయలేదని బీఆర్ ఎస్ నాయకులు తెలుసుకోవాలని జ్యోతి పండాల్ అన్నారు. నేను ఉజ్వల్ రెడ్డి చేసిన విమర్శలను మాత్రమే ఖండించడం జరిగిందని, నేను వారిని తిట్టడం కానీ, విమర్శించడం గానీ, వారి వ్యక్తిగత జీవితం గురించి గానీ మాట్లాడటం జరగలేదని తెలిపారు. కావున బీ ఆర్ ఎస్ వాళ్ళు కాని ఇంకా ఎవరైనా కాని దీనిని వక్రీకరించి వేరే విధంగా అర్థాలు తీసుకుంటూ రూమర్స్ చేయవద్దని అన్నారు. నేను ఖండించిన విషయాలని అలుసుగా తీసుకొని ఉజ్వల్ రెడ్డి పైన గానీ గిరిధర్ రెడ్డి పైన గానీ కించపరిచే విధంగా మాట్లాడిన ఊపేక్షించే ప్రసక్తే లేదని తెలిపారు.

ఎందుకంటె నేను వారి మాటలని ఖండించాలని మాత్రమే అనుకున్నాను కానీ ఈ విషయాన్ని అలుసుగా తీసుకొని వేరే పార్టీ వాళ్ళు వారిని కించపరచాలని ఉదేశ్యం ఏ మాత్రం కాదని పేర్కొన్నారు.

బీ ఆర్ ఎస్ నాయకులు, అనుచరుల ప్రవర్తన రెచ్చ గొట్టే విధంగా వుందని అది మంచి పద్ధతి కాదు అని అన్నారు.

బీ ఆర్ ఎస్ అనుచరులు చేసిన విధంగా ఉజ్వల్ రెడ్డి, గిరిధర్ రెడ్డి అనుచరులు చేస్తే మీరు ఊరుకుంటారా అని జ్యోతి పండాల్ విరుచుకుపడ్డారు.

నేను ఇక్కడ కాంగ్రెస్ నాయకులని సపోర్ట్ చేయడం లేదని, ఇలాంటి ప్రవర్తన మంచి పద్ధతి కాదని అన్నారు. రాజకీయాలు చేస్తున్నపుడు కొంచం సంస్కారంతో చేస్తే బాగుంటుందని, ఈ విషయం అందరికీ వర్తిస్తుంది అని జ్యోతి పండాల్ అన్నారు.





# ఆషా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిన్నచూపు

**పెండింగ్‌లో ఉన్న లేప్రసి, పోలియో డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తాం...**

**సీఐటీయూ ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ఆషా వర్కర్స్...**

**లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తాం..**

**జహీరాబాద్, వెలుతురు డిసెంబర్ 03:** అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లతో రోజు వారి పని కాకుండా అదనంగా అనేక రకాల పనులు చేయిస్తున్నారని, అలాగే లెప్రసి సర్వే కూడా ప్రభుత్వంఎలాంటి పారితోషికాలు లేకుండా చేయాలని ఒత్తిడి తేవడం సరైనది కాదని తక్షణమే గత సంవత్సరం నిర్వహించిన సర్వే సంబంధించిన డబ్బులు (పారితోషికాలు) ఇచ్చాకే సర్వే చేస్తామని అప్పటి వరకు సర్వేలు చేసేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. మంగళవారం లెప్రసి, పోలియో సర్వేకు సంభందించిన పెండింగ్ పారితోషికాలు ఇవ్వాలనీ, ప్రస్తుతం సర్వే చేయబోమని, సర్వే కోసం ఒత్తిడి చేయరాదని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీస్ ముందు బైఠాయించి ధర్నా చేయడంతో పాటు సిఎచ్ఓ రవి, ఇతర అధికారులతో వాగ్వాదం చేయడం జరిగింది. అనంతరం సిఎచ్ఓ రవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత సర్వే డబ్బులు చెల్లించకుండా మళ్ళీ అదే రకమైన పనులు చేయించడం సరైనది కాదని, సర్వే చేయాలని ఒత్తిడి తీసుకురాకూడదని, సర్వేకు సంబంధించిన డబ్బులు వచ్చే వరకు సర్వే చేసేది లేదని అన్నారు. ఆషా వర్కర్స్ పై ఒత్తిడి చేయరాదని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆషా ల పట్ల చిన్న చూపు చూస్తూ పని ఒత్తిడి తేవడం సరైనది కాదని, ప్రభుత్వం పెండింగ్ డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శి శశికళ, శశిరేఖ ఉపాధ్యక్షులు నందమ్మ, నాయకులు లక్ష్మి, శ్యామల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రవరంలో గుమ్మడవెల్లి అయ్యప్ప స్వాములు పూజలు

**మద్దిరాల, వెలుతురు:** మద్దిరాల మండలం పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు నిత్యం దేవస్థానాలను దర్శించుకుంటున్నారు.. అందులో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో ఎర్రవరంలో స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.. ఈ మేరకు వారు లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం గుమ్మడవెల్లి సన్నిదానం గురుస్వామి వర్రె మధు మాట్లాడుతూ... మాల దారణలో నిత్యం భగవంతుని ద్యానం చేయడం వలన మనసు నిశ్చలంగా ఉంటుందంటున్నారు. నిత్యం అయ్యప్ప స్వామి పడి పూజ మహొత్సవాలలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అయ్యప్పను పూజించాలని తెలిపారు... కేరళ సాంప్రదాయరీతిలో నిర్వహించిన పడి పూజ మహొత్సవం భక్తిభావాన్ని చాటి చెప్తుందని అన్నారు... దీక్షా పరుల శరణు గోషతో పరిసరాలు పిక్కటిల్లాలన్నారు.. అయ్యప్ప పడిపూజలే కాకుంట సకల దేవల దర్శనాలను చేసుకోని పుణ్యస్నానాలు ఆచరిస్తే స్వామి కృప కలుగుతుందన్నా.. తన వెంట ఉన్న కన్నె స్వాములకు నిత్యం వివిధ గుల్లలో దర్శనాలు చేపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు మధు గురుస్వామి.. ఎర్రవరం లక్ష్మీ నర్సింహస్వామిని దర్శించుకున్న వారిలో దళపతి గురుస్వామి, నరేష్ స్వామి, సుమన్ స్వామి, సందీప్ స్వామి, రాము స్వామి, రమేష్ స్వామి తదితరులు ఉన్నారు..

# అవకాశం ఉన్నా ఆసుపత్రిని తరలించలేని చేతగాని ఎమ్మెల్యే..

**ఏ. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**



**కూకట్‌పల్లి, డిసెంబర్ 3 వెలుతురు:** బస్తీ దవాఖానాలో వసతులు, మందుల గురించి మాట్లాడుతున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో గత పది సంవత్సరాలుగా లక్షల రూపాయలు కిరాయి కట్టుకుంటూ నేటికీ అద్దె భవనంలో నడుస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కనే ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించాలన్న సోయి లేకుండా, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా, ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల కంటే ముందు మోడల్ మార్కెట్ భవనంలోకి ఓల్డ్ బోయిన్పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలిస్తామని ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు మాయమాటలు చెప్పారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేటు భవనంలో నుండి ఆసుపత్రిని తరలిస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి ఓట్లను దండుకున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు కొత్తగా బస్తీ దవాఖానాల్లో హంగామా చేస్తూ మందులు, వసతులు లేవు అంటూ బస్తీ దవాఖానాలో పని చేస్తున్న ఆశ వర్కర్లను "నెల నెలకు జీతాలు తీసుకోవాలి తప్పకుండా పని లేకపోతే గుట్టు చప్పుడు కాకుండా ఇండ్లలో కూర్చోవాలి...కానీ ఇలా మీరు ఏమీ పని చేయకుండా నెల నెల ఇలా జీతాలు తీసుకోవడానికి వస్తున్నారు" అంటూ హీనంగా మాట్లాడడం ఎమ్మెల్యేకు తగదు అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదు, ఎమ్మెల్యేగా ఆడిందే ఆట పాడింది పాటగా అప్పుడు అధికారం మీ చేతుల్లో ఉండి కూడా ఒక ఆసుపత్రిని ఒక భవనంలోకి తరలించడం చేతకాలేదని తీవ్రంగా విమర్శించారు. ఒక ఎమ్మెల్యేకె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరో భవనంలోకి తరలించడం సాధ్యపడకపోతే, ఆసుపత్రిలో చిన్న చిన్న మందు బిళ్ళలు సరఫరాలో ఆలస్యం జరిగి దొరకపోవడాన్ని ఎమ్మెల్యే భూతద్దంలో పెట్టి చూడటం హాస్యాస్పదాన్ని కలిగిస్తుందని అన్నారు.

# తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 03:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ చైర్మన్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో నారాయణఖేడ్ పట్టణానికి ముస్లిం స్మశాన వాటిక కోసం భూమిని కేటాయించాలని మోహీద్ పటేల్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కోరారు.

# తట్టు నారాయణ మాతృమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు..

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాతృమూర్తి అనారోగ్య కారణాలతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఏ ఐ జి ఆసుపత్రి లో చేరి చికిత్స



పొందుతూన్నారనే విషయం తెలుసుకొన్న జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మంగళవారం ఏ ఐ జి ఆసుపత్రికి చేరుకుని తట్టు నారాయణ మాతృమూర్తిని పరామర్శించారు. యోగక్షేమాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం పై ఆస్పత్రిలోని డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందిం చాలని డాక్టర్లకు సూచించారు.



## సత్వరమే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలి

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 3:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ జాబితాలో ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ గబ్బర్ మియాకు అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆగస్టులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ఎస్సీ జాబితాలో ఏబిసిడి వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకి అధికారం ఇచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుర ప్రభాకర్ తో పాటు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 3:** ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని కరంట్ ఉమా రాజగౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 50 వ



మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శివకుమార్ స్వామి, అనిల్, పాపగౌడ్, కిరణ్ గౌడ్, చిన్న రాములు, నర్సిములు, నాగరాజు, పాంద్ర వెంకటేశం, అంజయ్య, చంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ D.C.M.S చైర్మన్...

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 3:** ఈ రోజు రాజధాని ఢిల్లీ లో కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రి వర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ను M.L.C తీన్మార్ మల్లన్న



ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ D.C.M.S చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ కలిశారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని,బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు యాదవ్,శ్రీశైలం,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, సూర్యారావు,ఆంజనేయులు మరియు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యానాల గంగాధర్ రెడ్డి మృతికి నివాళి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 3:** సూర్యాపేటకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, రచయిత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ యానాల యాదగిరి రెడ్డి, యానాల మల్లేశ్వరి ల కుమారుడు యానాల గంగాధర్ రెడ్డి ఇటీవల




మరణించారు. యానాల గంగాధర్ రెడ్డి దశదినకర్మ మంగళవారం సూర్యాపేటలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరై గంగాధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్ట్ లు ఎల్క రామ్ రెడ్డి, నవిలే బద్రీనాథ్, గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొక్క రాము గౌడ్, సామ ఉపేందర్ రెడ్డి తదితరులు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుంది

**- జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం అని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఒక ప్రకటలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది అని కేసులకు భయపడేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుట్లకు భయపడేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే హరీష్ రావు పై కేసు పెట్టిందని పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు అయ్యేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు మిమ్మల్ని శిక్షించడం ఖాయం అని పేర్కొన్నారు.





# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం..

- **కేటీఆర్,హరీష్ రావు, కవితలపై మండి పడ్డ రాజ్ గోపాల్ రెడ్డి**
- పది సంవత్సరాలు మీకు అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు
- ఒక్క సంవత్సరానికి ఎందుకు ఇంతా రాద్ధాంతం చేస్తున్నారు.
- పేదలకు మంచి చేస్తుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.
- 10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
- చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.
- నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది
- ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా.
- త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం
- **ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో రాజ్ గోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్ వెలుతురు డిసెంబర్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు.

తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు, నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని,తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు...

గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని,పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు.

గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు..

# అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆలే చిరంజీవి**



**చౌటుప్పల్ మండలం, వెలుతురు. డిసెంబర్ 03:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను తప్పు దోవ పట్టించి ఓట్లు దండుకున్నది. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చ కొండా ప్రజా పాలన ఉత్సవాలను నిర్వహించడం విడ్డురంగా ఉన్నది.ప్రజా పాలన పేరుతో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని దాదాపు ఏడాది కావస్తున్నా వారిని పరిష్కరించలేదు. పేద,మధ్యతరగతి వారు ఎక్కువగా ప్రభుత్వం సంక్షేమ లబ్ధిదారులు ఉంటారు. గతం లో పాలించన బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో కూడా అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వలేదు. రేషన్ కార్డుల ప్రామాణికం తోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధిస్తున్నారు. ఉమ్మడి కుటుంబాల లో నూతన సభ్యులు పెరిగినా, వివాహాలతో మరోక కుటుంబాలుగా మారినా అర్హుల సంఖ్యను తగ్గిస్తూ వారికి అన్యాయం చేస్తున్నా . ప్రజా పాలన లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారందరికి తక్షమే రేషన్ కార్డులు ఇచ్చి ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందేవిషంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము.

## సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

**2కె రన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు**

**పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహణ**

**సూర్యాపేట,డిసెంబర్ 3,(వెలుతురు న్యూస్):** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన 2కె రన్ ను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియపరచడానికి జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్బన్ డే సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కె రన్ ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. మున్సిపల్ చైర్మన్, కమీషనర్, సిబ్బంది కి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం నందు పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణాన్ని పరిశు భ్రంగా వుంచడానికి పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ నందు హెల్త్ క్యాంప్ లు నిర్వహించి కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్మికుల సేవల ద్వారానే సూర్యాపేట మున్సిపాలిటీకి జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి అవార్డులు లభించాయని అన్నారు. కార్మికులకు మున్సిపాలిటీ ద్వారా బూట్లు, గ్లౌస్ లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుతున్నట్లు చెప్పారు. సంవత్సర కాలంలో రాష్ట్ర




ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసిందని, మరికొన్ని పథకాలు త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం



డాక్టర్ ల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. అత్యుత్తమ సేవలను అందించిన కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, ఎస్ ఐ లు సారగండ్ల.శ్రీనివాస్, హెల్త్ అస్సిటెంట్ యం. సురేష్ ,బూర సతీష్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దిన్,ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మనోజ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ , మెప్మా ఇంఛార్జ్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం.. సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం..

**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో రాజ్ గోపాల్ రెడ్డి**

**పేదలకు మంచి చేస్తుంటే ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.**

**10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం**

**అప్పులకు వడ్డీలు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 03:** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత,జౌలి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు . చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను. తెలంగాణ



ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు,నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని,తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు.గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు.పది సంవత్సరాలు కే.సి.ఆర్ కి అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు.పేదలకు మంచి చేస్తుంటే ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా. త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం.చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.



## ఉపాధ్యాయులను కలిసిన బీజేపీ నేతలు...

### పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియకు మార్గనిర్దేశం

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి,రామగుండం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యరాణి కలసి రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు విద్యాసంస్థలను సందర్శించి ఉపాధ్యాయులను పట్టభద్రుల ఎన్నికలకి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీరామ విద్యానికేతన్, శ్రీచైతన్యహైస్కూల్, అడ్డగుంటపల్లి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఆర్.ఎఫ్.సి.ఎల్,కాకతీయ కళాశాలను సందర్శించారు..డిసెంబర్ 9 చివరి తేదీ అని గుర్తుచేస్తూ..అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఓటు నమోదు ప్రాముఖ్యత గురించి బీజేపీ నేతలు ఉపాధ్యాయులకు వివరించారు. వారు పట్టభద్రుల ఎన్నికల్లో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా వారి హక్కులు కాపాడుకోవడానికి మరియు భవిష్యత్తుకు భద్రత ఉంటుందన్నారు. ఓటు నమోదు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు ఎలా సమర్పించు కోవాలి, ఏ కాగితాలు అవసరమవుతాయి, వివరాలను ఎక్కడ సమర్పించవచ్చో ఈ సందర్భంగా తెలియజేశారు.ఉపాధ్యాయులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ మడల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,బాణాల స్వామి మరియు బిజేపి సీనియర్ నాయకులు కోమల మహేష్, కొండపర్తి సంజీవ్,బొడ్డుపల్లి రంజీత్ జక్కుల ప్రవీణ్ పద్మ ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి బీజేపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం

### ముఖ్యమంత్రి సభలో శాంతియుతంగా నిరసన చేస్తాం

### 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ అభివృద్ధి పనులు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని 25వ డివిజన్ కార్పొరేటర్ , నగునూరి సుమలత పేర్కొన్నారు.



ఈనెల 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్య మంత్రి సభలో డివిజన్ ప్రజలతో కలిసి శాంతి యుతంగా నిరసన ప్రద ర్శన చేస్తామని ఆమె వెల్లడించారు, గత 11 నెలల నుంచి అభివృద్ధి విషయంలో అతికాలను సంప్రదిస్తే నిర్లక్ష్యం చేస్తున్నారని వారు పేర్కొన్నారు, డివిజన్ అభివృద్ధికై అనేక సార్లు నిరసనలు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు, రేపు జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభలో నిరసన తెలుపుతామని ఆమె తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రామగుండం మండలం మహిళా అధ్యక్షురాలుగా దొడ్డిపట్ల శైలజ నియామకం

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం మహిళా అధ్యక్షురాలుగా దొడ్డిపట్ల శైలజను జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, నియామక ఉత్తర్వులు అందజేశారు బీసీల సమస్యల పట్ల సరైన అవగాహన సంఘం పట్ల చిత్తశుద్ధి గల దొడ్డిపట్ల శైలజకు,



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య, సూచన మేరకు ఈ నియామకం చేసినట్లు బొద్దుల అరుణ తెలిపారు.

నా యొక్క నియామకానికి సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు వింజమూరి సురేష్, బీసీ నాయకురాళ్లు దగ్గుల రమాదేవి, ఆరేపల్లి లావణ్య, ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.

## ఇసుక బంకర్‌లో ప్రమాదవశాత్తు పడి సింగరేణి ఉద్యోగి సత్యనారాయణ మృతి

### ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### కార్మిక సంఘాలు డిమాండ్

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** రామగుండం సింగరేణి సంస్థకు చెందిన మూత పడిన సెవెన్ ఎల్.ఈ.పీ బొగ్గు గని ఇసుక బంకర్ లో ప్రమాదవశాత్తు పడి హెడ్ ఓవర్ మెన్ తిట్ల సత్యనారాయణ దుర్మరణం పాలయ్యాడు. మంగళవారం ఉదయం మొదటి షిఫ్ట్ కు వచ్చిన సత్యనారాయణ ఇసుక బంకర్ వద్ద పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు వెంటనే సంస్థ రెస్క్యూ టీం సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని వెలికి తీసారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి సంస్థ కార్మికుల విషయంలో ఎప్పటికప్పుడు రక్షణ, భద్రత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే మరణించిన సత్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని ఎమ్మెల్యేతో పాటు కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం

### కొత్త విద్యుత్ ప్రాజెక్ట్‌తో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నాం : ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం నగరంలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లతో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్. అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో కార్యాలయ ఆవరణలో మంగళ వారం,అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బొందల గడ్డగా మారిన రామగుండంనగరానికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న 3 X 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్‌లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల కోట్లతో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేయించి 40 వేల మందికి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పాడు పడిన క్వార్టర్ లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి తక్కువ అద్దెతో చిరువ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టని వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్క పేద వాడికి నష్టం జరగదని అన్నారు. రామగుండం లోని స్వశక్తి మహిళలను బడావ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకర్ల సహకారంతో సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.స్వశక్తి మహిళలకు ప్రమాద బీమా ,ఋణ భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహ జ్యోతి , మహా లక్ష్మి వంటి ఆరు గ్యారంటీలతో పాటు ఋణ మాఫీ ,సన్న వరికి బోనస్ ,835 కోట్ల సి ఎం రిలీఫ్ ఫండ్ ఇలా అనేక సంక్షేమకార్యక్రమాలు , అభివృద్ధి పనులు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు.

రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ రామగుండం నగరంలో ఈ ఒక్క ఏడాది లోనే మునుపెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. శాసన సభ్యుడిగా ఎం.ఎస్,రాజ్,ఠాకూర్, ఎన్నికైన వెంటనే సుమారు రూ 250 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.ఎం ఎల్ ఎ చొరవతో నర్సింగ్ కళాశాల ప్రారంభం అయిందని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సంధర్భంగా బుధవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలపాలని కోరారు.

ఈ సంధర్భంగా స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయలు , బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 4 .10 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ను ఎం ఎల్ ఎ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళా సమా ఖ్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడానికి 45 టాబ్ లను అందజేశారు. పద్నాలుగు మంది ఉత్తమ పారిశు ధ్య కార్మికులకు శాలువా కప్పి జ్ఞాపిక ప్రదానం చేశారు. పారిశు ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్ లను పంపిణీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు , బస్తీ దవాఖాన ల వైద్యులు , సిబ్బంది ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలు వేసిన రంగవల్లులు అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందాల ఆద్వర్యంలో నిర్వహించిన ఆటా పాట ఆకట్టుకుంది. మెప్మా స్వశక్తి మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు స్వశక్తి మహిళలు వివిధ స్టాళ్లలో తాము తయారు చేసిన తినుబండారాలు , తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించారు. ఎం ఎల్ ఎల్ , మేయర్ అన్ని స్టాల్ లను సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నగర పాలక సంస్థ భోజన వసతి కల్పించింది .

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పొన్నం లక్ష్మణ్ , గణముక్కుల తిరుపతి , మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ , మేనేజర్ రాజారావు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎగ్జామినర్ సంతోష్ కుమార్ , ఎస్ ఇ శివానంద్ , డి ఇ లు హన్మంతు నాయక్ , జమీల్ , ఎ ఇ మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , మహిళా సమాఖ్యలు , స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

### ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగాట్రాఫిక్ అడ్వైజరి..

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** పెద్దపల్లిలో గ్రూప్ –IV అభ్యర్థులకు నియామక పత్రాల అందచేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల నేపథ్యంలో, ఈ నెల 4న, పెద్దపల్లి ,లో ముఖ్యమంత్రి, పర్యటన సందర్భంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదని ప్రజల సౌకర్యార్థం ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి పోలీస్ వారి సూచనలు ఇవ్వడం జరుగుతుంది.4 తేదీ ఉదయం నుండి ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరుగు తోంది కావున ప్రజలందరూ సహకరించగలరని విజ్ఞప్తి.10 గంటల నుండి ముఖ్యమంత్రి, పర్యటన ముగింపు వరకు ప్రజలు కింద తెలిపిన, ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని పోలీస్ వారి సూచన.

#### ట్రాఫిక్ డైవరషన్‌లు..

రామగుండం నుండి కరీంనగర్ వైపు వెళ్ళు అన్ని వాహనాలు ధర్మారం– X రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం–X రోడ్(బసంత్ నగర్) ద్వారా కుక్కలగూడూరు, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా



కరీంనగర్ వైపు వెళ్ళాలి.

మంథని వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్ళు 4 వీలర్లు అప్పన్నపేట నుండి ఎడమ వైపు తీసుకుని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్ళాలి.

కరీంనగర్ నుండి రామగుండం, మంథనివైపు వెళ్ళు భారీ వాహనాలు ముగ్దుంపూర్– X రోడ్ నుండి కరీంనగర్–లక్సెట్టిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడి వైపు తీసుకుని కుక్కలగూడూర్, ధర్మారం–%శ% రోడ్ ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్–రామగుండం) కు చేరుకుని రామగుండం, మంథనివైపు వెళ్ళాలి.

కరీంనగర్ నుండి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే 4 వీలర్ లు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్–%శ% రోడ్ నుండి నారాయణపూర్, కోదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్ , జూనియర్ కాలేజ్ రోడ్ (ఎం బి,గార్డెన్ రోడ్), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం మరియు మంథని వైపువెళ్లవచ్చు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రామగుండము పోలీస్ కమీషనర్, ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , హెచ్చరించారు. చట్టవ్యతిరేక, ప్రజా శాంతికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.

ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతా వరణం ఉండాలని అన్ని వర్గాల ప్రజలు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** నేడు ముఖ్యమంత్రి, గ్రూప్–4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేత, పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్ద కల్వలలో, ముఖ్యమంత్రి, పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్, ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , తెలిపారు. సీఎం, పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి, భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్పి లు–07, అదనపు ఎస్పీ లు– 03, డి.ఎస్.పి,/ఏసిపి, లు –15, సిఐ లు–.48, ఎస్ ఐ, లు ා124, మహిళా ఎస్ఐ లు ා15, ఏ ఎస్ ఐ,/హెచ్ సి, లు –316., పి సి, లు – 846, హెచ్ జి, లు –384 మంది, క్యూఆర్ టి, మెంబెర్స్ ා70, స్పెషల్ పార్టీ లు –10 పోలీసు అధికారులు సిబ్బందితోలి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి గారు తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల, రుఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతా పరమైన సూచనలు ఇచ్చారు.

పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డి.ఎస్.పి/ఏ.ఎస్.పి, లు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్



ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమ త్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి, తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్,



మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐలు, ఎస్ఐలు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ విజయోత్సవ సభలో యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

### - డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభలో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఒక ప్రకటనలో చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర రాజదాని హైదరాబాద్, సరూర్ నగర్ లో ఏర్పాటు చేసిన సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయిలో తెలంగాణ నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే అంత వరకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అని అన్నారని ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేసినప్పటికీ స్పష్టంగా ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో అనేది ఇప్పటి వరకు వివరాలు బహిర్గతం చేయలేదు కాబట్టి వెంటనే ఆ పోస్టుల ఖాళీల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ఎటువంటి ఉద్యోగ అవకాశాలను కల్పించలేదన్నారు.ఇప్పటికైనా రేపు నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని వారికి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చంద్రగిరి కృష్ణ కుమార్, ఉపాధ్యక్షులు గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్-I ఐజి చంద్రశేఖర్ రెడ్డి

**గోదావరిఖని,డిసెంబర్ 3 (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఏ. రేవంత్ రెడ్డి, పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన మల్టీ జోన్-I ఐజి, చంద్రశేఖర్ రెడ్డి, సభా ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, ఇతర ఏర్పాట్లు పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజల ఎలాంటి ఇబ్బంది లు కలగా కుండా, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్,రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ ఐపిఎస్., మెదక్ ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్., మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., కొమరం భీమ్ అసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, ఏసిపిలు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### - అదనపు కలెక్టర్ రాంబాబు

### ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 3:** దివ్యాంగులు ఐక్యంగా ఉంటూ సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళుతూ వాటిని పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ అధికారి నరసింహారావులు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల



దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో దివ్యాంగులు నిర్వహించిన ర్యాలీని వారు ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకలాంగుల కంటే దివ్యాంగులే ఆత్మవిశ్వాసంతో బలంగా ఉంటారని మనో స్థైర్యంతో ముందుకు సాగుతూ కలలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వినోద్, సంజీవ, సూపరిండెంట్ హుస్సేన్నాయక్, దివ్యాంగుల సంఘాల నాయకులు ఎస్.కె.నయీమ్, ఎన్పిఆర్డి ఇండియా అర్వపల్లి లింగయ్య, టీఆర్వీఎస్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, భిక్షపతి, జయకృష్ణ, సాగర్, వీరమల్ల యాదగిరి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భూ నిర్వాసితుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - బీజేపీ నాయకుడు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 03:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆర్.ఆర్.ఆర్ భూ నిర్వాసితులతో కలిసి పాత్రికేయ సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో నరసయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డుకు 28 కిలోమీటర్ల దూరంలో రీజనల్ రింగ్ రోడ్డును ప్రతిపాదిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తుంది. ఈ ప్రతిపాదనను విరమించుకొని 40



కిలోమీటర్ల దూరంకు అన్ని ప్రాంతాలలో ఉన్న విధంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలని, లేనిచో విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డు మీద పడతారని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోయిన రైతులకు భూమికి భూమి లేదా అధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ భూ నిర్వాసితుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం వలన వివిధ కారణాలతో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరుగుతుందని నేను ఆశిస్తున్నానన్నారు.

నల్లగొండ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు డమ్మీలుగా మారినారని, రేవంత్ ని కలవడానికి భయపడుతున్నారని, ఇప్పటికైనా ధైర్యం తెచ్చుకొని రేవంత్ ను కలిసి ఆర్.ఆర్.ఆర్ భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దుడల భిక్షం గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్,భూ నిర్వసితుల నాయకుడు చింతల భూపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆలే చిరంజీవి,బీజేపీ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చీముకాని మల్లేశం భూ నిర్వసితులు ,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ఎన్టీపీసీ "బజార్ బంద్" సక్సెస్

### చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ

### వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి వారికి నష్ట పరిహారం చెల్లించాలి

### రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్





**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** చిరు వ్యాపారులకు న్యాయం జరుగాలనీ వారికి ప్రత్యామ్నాయం చూపాలనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పిలుపు మేరకు మంగళవారం ఎన్టీపీసీ గోదావరిఖని బజారు బంద్ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బంద్ సక్సెస్ అయ్యింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నేతృత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బైకులపై వ్యాపార కుడళ్లో తిరుగుతూ బంద్ కు సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాట్లాడుతూ... నిర్బంధ పాలన సాగుతుంది.

ప్రజల భయాందోళనలో బతుకుతున్నారు. అభివృద్ధి సుందరీకరణ పేరుతో 50 ఎళ్లుగా ఉంటున్న చిరువ్యారుల దుకణాలు నిరంకుశంగా కుల్చి వేస్తున్నారన్నారు. గాంధీ మార్కెట్ ఎన్టీపీసి చిరువ్యాపారుల దుకణాలు కులగోట్టారు.

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు రైతు భరోసా రైతు రుణమాఫీ 4 వేలు ఫించన్ పెంపు మహిళలు 2500 రూపాయలు తదితర హామిలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మ్మోసం చేసిందని కాంగ్రెస్ ప్రజ వంచనను నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎందుకు విజయ్త్సెవ సంబురాలు జరుపుకుంటూన్నరో ప్రజలకు తెలుపాలని... ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా వంచించి నందుకా... మహిళలు 25 వందలు ఇవ్వనందుకు సంబురాలు జరుపుకుంటున్నారా... వృద్దులకు 4000 వేలు ఫించన్ ఇవ్వ నందుకా సంబురాలు జరుపుకునేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు, మారుతి అచ్చె వేణు, చల్లా రవీందర్ రెడ్డి, బోడ్డుపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, బొబ్బలిసతీష్ ,ఆర్శనపల్లి శ్రీనివాస్ ,జక్కుల తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, జడ్సన్, సారయ్య కొడి రామకృష్ణ, వెంకన్న, ఆవునూరి వెంకటేష్, పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల వేడుకలు ప్రారంభించిన సేవాసమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్

**గోదావరిఖని,డిసెంబర్ 3(వెలుతురు):** వర్ల్డ్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఆర్జీ.1 జియం కాలని, గోదావరి కళా ప్రాంగణం నందు నిర్వహించడము జరిగినది. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా మనో చైతన్య వికలాంగుల వృతి శిక్షణ కేంద్రం నందు ముగింపు వేడుకలను నిర్వహించటం జరిగింది.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, హాజరు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది.



ఈ సందర్భముగా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన పిల్లలలో గడపటం ఎంతో ఆనందంగా ఉందని, ఇట్టి కార్యక్రమం నిర్వహించు కోవటం ద్వారా దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి, ప్రతిభ పాతవాలు మెరుగు పర్చేందుకు ఎంత గానో ఉపయోగ పడుతుందని అన్నారు. వారితో ఆటలా పోటీలు, పాటల పోటీల ద్వారా వారిలో ఆత్మస్థైర్యం నింపినవాళ్ళం అవుతామని తెలిపారు. వారిని మన సమాజంలో ఒకరిగా వివిధ అంశాములలో మెలకువలు నేర్పి వారిలో దాగి ఉన్న గ్రహణ శక్తిని ప్రోత్సహించుటకు దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయబడినదని తెలిపారు. మానసిక వికలాంగుల అభ్యున్నతికి తమ వంతు సహాయసహకారం సింగరేణి సంస్థ అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారికి వివిధ పోటిలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణ కుమార్, డిజియం పర్సనల్ శ్రీ కిరణ్ బాబు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, వర్ల్డ్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ కార్యదర్శి బంగారు సారంగపాణి సేవా సెక్రటరి శిరీష చంద్రశేఖర్, లేడిస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, మనోచైతన్య విద్యార్థులు, శిక్షకులు పాల్గొన్నారు.





# ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయండి

- ప్రతి గీత కార్మికునికి బైక్ ఇవ్వాలి..
- ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా వృత్తి చేసే ప్రతి ఒక్కరికి సెప్టి మోకులు ఇవ్వండి
- ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించండి
- ఏరియా హాస్పిటల్ నుండి డిఎల్ఆర్ పంక్షన్ వరకు భారీ ర్యాలీ
- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణగౌడ్

**ములుగు, వెలుతురు డిసెంబర్ 03:** రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణగౌడ్ డిమాండ్ చేశారు.

మంగళవారం రోజున జిల్లా సదస్సు ములుగు లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా యం.వి.రమణగౌడ్ పాల్గొని ప్రసంగించారు. కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాల సందర్భంగా

తెలంగాణలో 10 ఏళ్ల ప్రయాణం కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశం పై వారు మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, వృత్తి చేసే వారందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సుప్రజ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి ప్రమాదకరమైందని అయినా బ్రతుకుతెరువు కోసం వృత్తి చేస్తున్నారని అన్నారు. దీనిని ఆధునీకరించి గౌడ యువతి యువకులకు ఉపాధి కల్పించే ఆలోచన ప్రభుత్వం చేయాలని అన్నారు.

జిల్లాప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ సమావేశం లో సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గొల్ల పల్లి రాజేందర్ గౌడ్. ముస్నిపల్లి కుమార్ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్. కునుర్ అశోక్ గౌడ్ రంగు సత్యనారాయణ గౌడ్.బోనగాని సారయ్య గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్.. గడ్డం రాజమౌళి గౌడ్ లోడే శ్రీనివాస్ గౌడ్. చిక్క అశోక్ గౌడ్ పులి రమేష్ గౌడ్. కోటగిరి సురేందర్ గౌడ్. గట్టు శంకర్ గౌడ్ తాటి లచ్చులు. రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ జక్కురాజుగౌడ్ తో పాటు 400 మంది గీత కార్మికులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి హటావో, ఇస్ దేశ్కో పచావో

# నినాదంతో ప్రజల గురించి చెబుతున్నారు..

### ప్రజా పాలన పేరుతో ప్రజాధనం దుర్వోగం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ,

### బిజెపి పార్లమెంటు, కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్

**పెద్దపల్లి, వెలుతురు డిసెంబర్ 03:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్కు హఠావో ఇస్ దేశ్కో బచావో నినాదంతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తున్నారని బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్, పేర్కొన్నారు.

ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి హటావో ఇస్ తెలంగాణ రాష్ట్ర కి బచావో అనే నినాదంతో తెలంగాణ ప్రజలందరూ రాబోయే రోజులలో కాంగ్రెస్ ను భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

ప్రజా పాలన విజయోత్సవ సభల పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

ఏం సాధించారని విజయోత్సవ సభలు జరుపుకుంటారు

హైడ్రా పేరిట పేద ప్రజల ఇండ్లను కూలగొడుతూ ఈ రాష్ట్రాన్ని స్మశానంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతగాని మరొకసారి అర్థమైంది కూలగొట్టడం తెలిసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మించడం చేతకాదని అక్రమ నిర్మాణాల నాల పేరిట పేద ప్రజలను ఇండ్లను కూలబడుతూ చేతగాని చేవచనం ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా వ్యతిరేక విధానాలను



అవలంబిస్తున్నందుకు జరుపుకుంటున్నారా ఈ విజయోత్సవం ప్రజాపాలన సభలను అని భారతీయ జనతా పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం

రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయలేదని జరుపుకుంటారా.. రైతులందరికీ రైతు బ రైతులందరికీ రైతు భరోసా పేరిట 15,000 ఎకరానికి ఇస్తామని మాకు చేతకాలేదని ఈ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారా

6 గ్యారంటీల పేరిట ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చడం మావల్ల కాదు అందుకే తెలంగాణ ప్రజలారా మమ్మల్ని క్షమించండి మరొకసారి ఈ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దు అనితెలియజేయడానికి జరుపుకుంటున్నారా

6 గ్యారంటీలు 66 తప్పుడు హామీలు ఇచ్చి ఈ తెలంగాణ రాష్ట్రంలో మేము అధికారంలోకి రావడం జరిగింది. వాటిని నెరవేర్చడంలో మేము విఫలమయ్యాము దయచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు అన్యాయమే జరుగుతుందని తెలియజేయడానికి జరుపుకుంటున్నారా ఈ విజయోత్సవ సభలు నిరుద్యోగ యువతకు ప్రత్యేక నిరుద్యోగ భృతి ఇస్తానని ఈయకుండా మోసం చేసినందుకు జరుపుకుంటున్నారా ఈ ప్రజా విజయోత్సవ సభలు నిజంగా కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మరొకసారి ఈ విధంగా తప్పుడు హామీలు ఇయ్యమని ముక్కు నేలకు రాసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలన సాగించాలి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ప్రజాపాలన విజయోత్సవ సభల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం అని భారతీయ జనతా పార్టీ పక్షాన మేము ఈ ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ కి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో ఈ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పూర్తిగా క్షీణిస్తున్న సందర్భంలో కర్ణాటక కావచ్చు తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్కు రాబోయే ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు మరొకసారి కాంగ్రెస్కు ఓటు వేయకుండా బుద్ధి చెప్తారు రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సర్కారే అందుకు ప్రజలందరూ ఈ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారాణి భారతీయ జనతా పార్టీ పక్షాన తెలియజేస్తున్నాం..



## హిమాయత్‌నగర్ డివిజన్లో ప్రజా పాలన సంబరాలు
### పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** మంగళవారం రోజున ప్రజా పాలన– విజయోత్సవాలు సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో GHMC ఏర్పాటుచేసిన ప్రజా పాలన – సంబరాలు జరుపుకున్నారు, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు అన్ని ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, ప్రజలందరూ హర్షిస్తున్నారని చెప్పడం జరిగింది, యొక్క కార్యక్రమానికి కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం వినోద్ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, మున్సిపల్ రమేష్, డి ఈ శంకర్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ హేమలత, శానిటైజేషన్ సూపర్వైజర్ తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి రామన్ గౌడ్, అశోక్, డివిజన్ అధ్యక్షులు నయీమ్, యాదగిరి సుతారి, ప్రభాకర్ గౌడ్, జాకీ హుస్సేన్, అయుబ్, సర్ఫరాజ్, మాధవి, బిందయ్య, సంధ్యారాణి, ముజఫర్, శివ ముదిరాజ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**రామన్నపేట్ వెలుతురు న్యూస్ డిసెంబర్ 3:**
రామన్నపేట మండల కేంద్ర ఇంటింటా సిపిఎం ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు. టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ, ఈనెల15.16.17.చౌటుప్పల జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ. మహాసభలను జయప్రదం చేయాలని, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామాలలో డ్రైనేజీ సమస్య నీటి సమస్య సి సి రోడ్లు అస్తవ్యస్తంగా ఉందన్నారు తక్షణమే, పంచాయతీ ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించేంతవరకు పోరాటాల శరణ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, బావండ్ల పెల్లి బాలరాజు ,ఆముద ఆంజనేయులు, బోళ్ల వెంకన్న, గంజి అశోక్, అప్పం సంతోష్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలిపితే కఠిన చర్యలు తప్పవు...

- ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను పాటించాలి
- డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రం అందుబాటులో ఉంచుకోవాలి...
- జహీరాబాద్ పట్టణ ఎస్.ఐ. ఎం. కాశీ నాథ్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సాయంత్రం పట్టణ ఎస్ ఐ ఎం. కాశీ నాథ్ పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఆటో డ్రైవర్లు వృత్తిని గౌరవంగా నిర్వహించాలని,



ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేయాలని, నిబంధనల మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను, రోడ్డు ట్రాఫిక్ చిహ్నాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రం అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు!

### సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి!!
### సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేలు వర్తింపజేయాలి!!!

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 03:**
సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు మరియు ఈ నెల 9 నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి. హెచ్. అనిల్ కుమార్, నన్నెబోయిన తిరుపతిలు తెలిపారు.




సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తురన్నారు. ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు.

ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా సమ్మెను నివారించడానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె విజయవంతానికి టిపిటిఎఫ్ మండల, జిల్లా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎయిడ్స్ రహిత సమాజంగా మెదక్ జిల్లాను ఏర్పాటు చేద్దాం : జితేందర్

**మెదక్ జిల్లా వెలుతురు డిసెంబర్ 03:**
ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే డిస్టిక్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రివెన్షన్ యూనిట్ మరియు స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ ( స్కోప్ )స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమములో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జితేందర్ , జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నవీన్ , స్కోప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య,డాప్కో రమేష్ పాల్గొన్నారు . మంగళవారం రోజున నిర్వహించబడినటువంటి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ డిఎంహెచ్వో మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జితేందర్ అండ్ నవీన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.






ఎయిడ్సన్నది అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి కాదు. కాబట్టి మనందరం ప్రతి ఒక్కరము ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండి మన కుటుంబంలో గానీ మన గ్రామంలో గాని వ్యాధి బారిన పడకుండా ఉండేటట్లు మనం అవగాహన కల్పించాలని కోరారు . ప్రభుత్వ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ స్టాఫ్ అండ్ హెచ్ఆర్జెస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా జూనియర్ కాలేజీ చేరుకోవడం జరిగింది. ర్యాలీ అనంతరము ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల విద్యార్థులు మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థ హెచ్ఆర్జీలు స్టాప్ అందరికి హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. హెచ్ఐవి అన్నది ఎలా వస్తుంది ఎలా రాదు అనే విషయాల గురించి వక్తలు తెలియజేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఎయిడ్స్ అన్నది నాలుగు రకాలుగా వస్తుంది. నెంబర్ వన్ కలుషితమైన రక్తాన్ని ఎక్కించడం వలన, సురక్షితం కానీ సెక్స్ వలన, తల్లి నుండి బిడ్డకు, సూదులు సిరంజిల వలన వస్తుందని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కోప్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రెగ్యులర్ మెడికల్ చెకప్, ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు, సుఖ వ్యాధి పరీక్షలు చేయడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఐసిటిసి కౌన్సిలర్లు ల్యాబ్ టెక్నీషియన్స్, డాప్కో సిబ్బంది పాల్గొన్నారు .ఎల్ఈడి ప్రాజెక్టరుతో మన జిల్లాలో డీపీఎం ప్రవీణ్ డానియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో డాక్కో ఆధ్వర్యంలో ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా ప్రతి గ్రామాన్ని టచ్ చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలతో పాటు ఐ ఈ సి మెటీరియల్ కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఐఈసి మెటీరియల్ ఇవ్వడంలో స్వచ్ఛంద సంస్థ స్కోప్ టి ఐ,ఎల్డబ్ల్యూఎస్ స్టాప్ పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ప్రస్తుతము సంగారెడ్డి మెదక్ అండ్ సిద్దిపేట జిల్లాలలో రూట్ మ్యాప్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా మన తెలంగాణలో ఎయిడ్స్




అన్నది తగ్గుముఖము పడుతున్నది. ఇప్పుడు అన్ని ప్రభుత్వ దావకఖానాలలో కూడా హెచ్ఐవి పరీక్షలు అన్నది ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుచున్నది. హెచ్ఐవి రాకుంట ఉండ డానికి స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కూడా కండోమ్ డిస్ట్రిబ్యూషన్ చేసి అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. కండోమ్ తో పాటు ఐఇసి మెటీరియల్ అది ఎలా వస్తది ఎలా రాదు అని గ్రామ గ్రామాన ఇవ్వడం జరుగుచున్నది. హెచ్ఐవి పరీక్షలు కూడా మన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతున్నది. మన మెదక్ జిల్లాలో ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే మన బాధ్యతగా డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రివెన్షన్ యూనిట్, స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. అయినా కొంతమంది ఎయిడ్స్ అంటే అది ఒక అంటూ వ్యాధి అనే భ్రమలో ఉన్నారు అది అంటువ్యాధి కాదు. అంటించుకునే వ్యాధి కాబట్టి మన అందరం తక్షణము ఎయిడ్స్ అండ్ హెచ్ఐవి గురించి తెలుసుకొని పదిమందికి తెలియజేసి మన మెదక్ జిల్లాలో తెలంగాణ వ్యాప్తంగా ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని మన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించడం అయింది. హెల్త్ డిపార్ట్మెంట్ నుండి సూపర్డెంట్ శివ దయాల్, పార్థసారథి, స్కోప్ టి ఐ టు మెదక్ ప్రాజెక్టు మేనేజర్




అనిల్, డాప్కో నుండి ఐ సి టి సి కౌన్సిలర్లు ల్యాబ్ టెక్నీషియన్స్ స్కోప్ టి ఐ నుండి జిఎన్ఎమ్ ఎల్లమ్మ అవుట్రిచ్ వర్కర్స్ పుష్ప లత, సింధు,సులోచన కృష్ణవేణి, అనురాధ, మంజుల, స్వప్న, రోజా యాదమ్మ,డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ రాజేశ్వర్ ఐ సి టి సి కౌన్సిలర్ గోపి, ధనశ్రీ,రవి ,ఎల్ల ప్లస్ డిఆర్పి రాజకుమార్ పాల్గొన్నారు.

## కరువు ఛాయలతో రైతుల్లో కలవరం

### భూగర్భ జాలాలు అడుగంటి వేలాది బోరు బావులు ఎండిపోయాయి
### బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు రాచకొండ రిజర్వాయర్‌కు తరలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం..
### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం మండల వెలుతురు డిసెంబర్ 03:** సమస్థాన్ నారాయణపురం మండల ప్రాంతంలో కరువు పరిస్థితులను రూపుమాపటానికి రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి బస్వపురం రిజర్వాయర్ నుండి గోదావరి జాలాలను అందించి ఈ ప్రాంత రైతంగానికి సాగు నీరు అందించి శాశ్వతం పరిస్కారం చూపెందుకు అధికారులతో ప్రణాళికలు చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి అన్నారు. నారాయణపురం మండలంలోని రైతులు ఎదురుకుంటున్న కరువు దుస్థితి పై స్థానిక కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో ని రైతులు వర్షధారంగా భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. గత 2 ఏళ్లుగా వర్షాలు కురవక కరువు ఛాయలు ఏర్పడ్డయి.
దింతో భూగర్భ జాలాలు అడుగంటి వేలాది బోరు బావులు ఎండి పోయాని, నూటికి 90% పంట భూములు బీడుగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యేకు తెలియజేయడం జరిగింది. రైతుల సమస్యలు, కరువు పరిస్థితిని విన్న అయన రాచకొండ ప్రాంతంలో నిర్మించే రిజర్వాయకు బస్వపురం రిజర్వాయర్ నుండి గోదావరి జలాలు అందించి ఈ ప్రాంతానికి శాశ్వతమైన సాగు నీటి పరిస్కారం చూపెందుకు నీటిపారుదల శాఖ అధికారులతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రముల్లో డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ , డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచులు కొనరెడ్డి నర్సింహా, దోనూరి జైపాల్ రెడ్డి , నోముల మాధవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ , నాయకులు మునగాల రమణారెడ్డి, రాచకొండ రమేష్, చిలివేరు అంజయ్య, గజం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి

- 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం..?
- రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి...
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్....

**కరీంనగర్ జిల్లా వెలుతురు డిసెంబర్ 03:**
కొత్తపల్లి హవేలీ నుండి వయ షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలంలోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని ఆర్ అండ్ బి ఎస్ . ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్.ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ
షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయిన ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. , ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి, కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడంతో వాహనదారులు ,



ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత ఎవరిదన్నారు...?ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల



అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్ , ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్ , కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ శ్రీకాంతాచారి మరణంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది : జాజుల లింగం గౌడ్

**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 03:** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులూది ఉద్యమం ఎగిసి పడేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శ్రీకాంతాచారి 15 వర్ధంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెతున్న సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని



నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు.
ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయన మనం తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏంబీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జనసేన నాయకులు బండి నరేష్, గోద రవీందర్..



## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

### - సనాతన ధర్మాన్ని భోదించిన తొగుట పీఠాధిపతి

**తిమ్మాపూర్, వెలుతురు డిసెంబర్ 03:** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని.. గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.



ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని,సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో బీసీ కులగణనను చేపట్టాలి

### ఈనెల 5,6 తేదీలలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 03:**



బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పేరుకే 50 శాతం పైగా బీసీల జనాభా ఉందని కానీ ప్రాతినిధ్యంలో మాత్రం 15 శాతం కూడా దాటడం లేదని విచారం వ్యక్తంచేశారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్లన్ని అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారాయని బీసీలకు ఎలాంటి అవకాశాలు దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం జనవరి 2025 లో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని అంతేకగాకుండా బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హయత్ నగర్‌లో వాహనాల తనిఖీలు చేసిన ట్రాఫిక్ పోలీసులు

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 3:** హయత్ నగర్ లో జాతీయ రహదారిపై వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు భారీ వాహనాలైన లారీలు,ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు.కార్లు, బైకులను తనిఖీలను చేసి వాహనాల ధృవ పత్రాలను పరిశీలించారు. అలాగే వాహనాలను నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపిన వారిని గుర్తించి జరిమానాలు విధిస్తూ తనిఖీ చేశారు.ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను గుర్తించి పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. అ వాహనాలను పోలీసులు ధృవప్రత్రాలను పరిశీలించారు. అదే విధంగా వాహనాలను నడిపే వారికి డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు, అలాగే వాహనం నడిపే వారు డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుపడితే వారికి జరిమానా తో పాటుగా కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.



## కొంపల్లి సిసిఐ కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా చేసిన గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు

**మునుగోడు వెలుతురు డిసెంబర్ 03:** కొంపల్లి సిసిఐ కొనుగోలు కేంద్రంలో రైతులంతా కలిసి ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరుగుతే సహించమంటూ పత్తి మిల్లు కాంట్రాక్టర్ ని



హెచ్చరిస్తూ రైతుల యొక్క పత్తి కటింగ్ పెట్టకూడదని హెచ్చరించారు, ప్రభుత్వ అధికారులు కూడా వెంటనే స్పందించి రైతులకు అన్యాయం జరిగితే మిల్లు కాంట్రాక్టర్‌పై తగ్గిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అల్వాల్) నిర్మాణ ప్రగతిని పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త

**అల్వాల్, వెలుతురు డిసెంబర్ 03:**

మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ (అర్బన్ లోకల్ బాడీస్) రాధిక గుప్త, ఐఏఎస్ పరిశీలించారు. నిర్మాణం పురోగతిని సమీక్షిస్తూ, త్వరితగతిన ప్రారంభోత్సవం చేయుటకు అవసరమైన ఏర్పాట్లను చర్చించారు.



అదే విధముగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్ ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ తనిఖీకి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ టీ. రఘునాథ్ స్వామి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

### - రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్, వెలుతురు డిసెంబర్ 03:** ఈ నేల 7,8 తేదీల్లో శంషాబాద్‌లో జరుగు తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయ ప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.

మంగళవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణ పరంగా బలోపేతం చేసేందుకు ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం, సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు కోసం భవిష్యత్తులో పోరాటాలకు రూపకల్పన చేసేందుకు క్షేత్ర స్థాయిలో సంఘ సభ్యత్వం పెంపోదించు కోవాడానికి గ్రామ, మండలాల వారిగా కమిటీలు వేసుకొనేందుకు వ్యవసాయ కూలీలకు భీమా సౌకర్యం తోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇచ్చే విదంగా పోరాటాలు రూపొందిస్తామని అన్నారు.



రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల మొదటి రోజున బికెయంయు రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ బాలమల్లేష్ సంతాప సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి నిర్మల్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివ రావు హాజరువుతున్నారని అన్నారు మొదటి రోజు జరిగే బాల్లమల్లేష్ సంతాప సభకు వందలాదిగా కార్యకర్తలు తరలివచ్చి సంతాప సభను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఆఫీస్ బేరర్స్ దరిపల్లి అంకుస్, విలాసాగరం అంజయ్య, ఎగుర్ల మల్లేశం, గట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టీ.రఘునాథస్వామి

**వినాయక్ నగర్ వెలుతురు డిసెంబర్ 03:** తెలంగాణ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ మరియు మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని వినాయక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. టీ. రఘునాథస్వామి అధ్యక్షత వహించారు. డా. మలేశ్వరి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి, కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే విధముగా కాలనీ లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. టీ. రఘునాథస్వామి మాట్లాడుతూ, కాలుష్యాన్ని తగ్గించడంలో సమాజంలో అందరి భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలియజేశారు. శుభ్రమైన శక్తి వనరుల ప్రోత్సాహం, మరింత చెట్లు నాటడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడం వంటి కీలక చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలందరూ స్థిరమైన జీవనశైలిని అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా. శోభా రాణి, డిప్యూటీ డీఎమ్ &హెచ్ఓ, మల్కాజ్గిరి డివిజన్ డా. సత్యవతి, డిప్యూటీ డీఎమ్ & హెచ్ఓ కీసర డివిజన్ డా. శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, ఎన్ విబీడీసీపీ, డా. గీతా ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, సిఈఏ, డా. సరస్వతి, జిల్లా టీకా అధికారి
డా. పద్మావతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, టీడీ మినీ హబ్‌లు
డా. కౌశిక్, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి, ఎన్ సీ డీ
డా. విజయ నిర్మల, మెడికల్ ఆఫీసర్
డా. వెంకట్ నరేష్, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి, NVBDCP

డా. మలేశ్వరి మాట్లాడుతూ, ఈ ర్యాలీ ప్రజల్లో కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు పర్యావరణంపై దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే, ప్రజలతో మమేకమై స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని అన్నారు.




జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం ప్రజల ఆరోగ్య సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో సమష్టి కృషిని ప్రోత్సహించే చాటుగా నిలవాలనే తెలిపారు.

## కొంపల్లి జెబి పత్తిమిల్లులో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన రైతులు

**మునుగోడు వెలుతురు డిసెంబర్ 03:**

ఈ పత్తి మిల్లుకు వచ్చే పత్తిని తేమ మరియు నాణ్యత పేరుతోటి కింటల్ నుండి మూడు క్వింటాళ్ల వరకు కట్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సీసీఐ అధికారులు మిల్లు యాజమాన్యం, మధ్య దళారీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు. రైతుల వద్ద కట్ చేసిన పత్తిని రసీదులో వేయకుండా తరుగును తీసేసి వేస్తున్నారు మంగళవారం రోజున రైతులు మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది. మొత్తం టోటల్ పత్తి వేసి అందులో కెళ్ళి తరుగు తీయాలి కానీ తరువు తీసేసి వేయడం ఏంటని ప్రశ్నించడం జరిగింది.

రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతో



రైతులు మెరుపు ధర్నా చేయడం జరిగింది.

వెంటనే మునుగోడు ఎస్సై మరియు సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను తెలుసుకొని మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి ఇలాంటివి జరిగితే సహించేది లేదని చెప్పడం జరిగింది,

**కొసమెరుపు:** అధికారులు పోగానే వెంటనే మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు తమ పాత బుద్ధులు పోగొట్టుకోలేక రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, దయచేసి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దగ్గరుండి రైతులకు న్యాయం చేయవలసిందిగా చేతులు జోడించి రైతులు వేడుకుంటున్నారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

### డిసెంబర్ 5న అన్ని జిల్లాల కలెక్టర్‌ల ముందు ధర్నా లను జయప్రదం చేయండి

### ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు

**హైదరాబాద్,డిసెంబర్3(వెలుతురు):** 2023 డిసెంబర్ 7 వ తేదీన రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముందు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల హామీ పేరు తో అదికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని కేసిఆర్ ప్రభుత్వం లాగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయమని ఖచ్చితంగా అమలు చేస్తాం అని సంవత్సరం అవుతున్న నేడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులతో దాట వేస్తున్నది అని, కారణం మాత్రం బిఆర్ యస్‌పై నెట్టుతున్నదని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వం అనుసరించె విధానం కాదని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.

ఈరోజు హైదరాబాద్ ఓంకార్ భవన్ యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

నవంబర్ 29,30 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పాలనా విధానం ప్రత్యామ్నాయం గురించి లోతైన చర్చలు అనంతరం




కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా ఏడాది ఉత్సవాలను నిర్వహించటం ఏమిటిని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

బంగారు తెలంగాణ అంటూ ఊదరగొట్టిన బి ఆర్ యస్ కేసిఆర్ ప్రభుత్వం కూడా ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించక పోగా వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి కేసిఆర్, బి ఆర్ యస్ పార్టీ ని ధనిక వర్గాల, దోపిడీ వర్గాల పార్టీ గా కుటుంబ ప్రయోజనం కోసమే తెలంగాణ వచ్చినట్లుగా దొరల తెలంగాణ గా నియంతృత్వ పద్దతుల్లో పాలించి ప్రజల చే ఓడించ పడింది.

మరో వైపు రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, సెక్యులర్ వ్యతిరేక మతోన్మాద కార్పోరేట్ పార్టీ బిజెపి తెలంగాణ లో బలపడటానికి కారణం అయింది. బి ఆర్ యస్ అవినీతి అక్రమాలను వెలికి తీసి దుర్వినియోగం అయిన ప్రజా సంపదను రికవరీ చేయకుండా కేసిఆర్ పాలనా వైఫల్యాలు ను చెప్పుకుంటూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుప చూస్తున్నది అని ఈ విధానాలను ఈ ఏడాది పాలనా వైఫల్యాలు కాంగ్రెస్ పాలకులు సరి చేసుకోకపోతే దీన్ని మతోన్మాద కార్పోరేట్ సంపన్న వర్గాల పార్టీ బిజెపి సొమ్ము చేసుకునే ప్రమాదం పొంచివుందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అయిన చేయూత పెన్షన్లు, రైతు రుణమాఫీ, రైతు బంధు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను, వ్యవసాయ కార్మికులకు, మహిళలకు,ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను, ఇందిరమ్మ గృహ నిర్మాణం, పేద ప్రజలకు నివాసం స్థలాలు పట్టాలు, ఇండ్లు నిర్మాణం, ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామిక పునరుద్ధరణ, బూటకపు ఎన్కౌంటర్ లు తక్షణమే నిలిపివేయాలని కోరుతూ డిసెంబర్ 5 వ తేదీన కలెక్టర్ కార్యాలయం ల ముందు యంసిపిఐ(యు) ఆద్వర్యంలో జరుగుతున్న ధర్నాలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలు విజయవంతం చేయాలని యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది అని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి విడుదల చేసిన ప్రకటనలో కోరినారు.

## అమృత్ పథకం తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు

**వెలుతురు 03 డిసెంబర్ 2024 పిఐబీ హైదరాబాద్:** ది అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్)ను 2015 జూన్ 25న దేశవ్యాప్తంగా 500 నగరాల (485 నగరాలతోపాటు విలీనం చేసిన మరో 15 నగరాలతో కలిపి)తోపాటు పట్టణాలలో మొదలైంది. అమృత్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 12 నగరాలు ఉన్నాయి. అవి: ఆదిలాబాద్, గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ), కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేట, సూర్యాపేట, వరంగల్.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సమాచారం ప్రకారం...అమృత్ పథకం కింద 66 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ఇందులో రూ. 1,424.09 కోట్ల విలువ కలిగిన 27 నీటి సరఫరా ప్రాజెక్టులు, రూ. 203.3 కోట్ల విలువ గల 4 మురికినీటి, సెప్టిక్ ట్యాంకు వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు, రూ. 35.69 కోట్ల విలువైన 35 హరిత స్థలాలు, పార్కు ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి వివరాలను అనుబంధం-1లో చూడొచ్చు.




అమృత్‌లో భాగంగా 4,336.54 కిలో మీటర్ల పొడవైన నీటి సరఫరా గొట్టపుమార్గాన్ని, 278.53 కిమీ పొడవైన మురికినీటి పారుదల గొట్టపుమార్గాన్ని ఏర్పాటు చేశాం. 5.54 లక్షల నల్లా నీటి కనెక్షన్లు, 0.87 లక్షల మురుగునీటి పారుదల కనెక్షన్లు అమృత్, కన్వర్జెన్స్‌లో భాగంగా సమకూర్చాం. దీనికి అదనంగా, తెలంగాణ రాష్ట్రంలో 18.25 ఎమ్ఎల్‌డీ సామర్థ్యం కలిగిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు (ఎస్‌టీపి)ను, 442.45 ఎకరాల విస్తీర్ణంలో హరిత క్షేత్రాలను అమృత్‌లో భాగంగా అభివృద్ధి చేశారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వరుణ్‌తేజ్

కొండగట్టు అంజన్న ఆలయాన్ని మెగా హీరో వరుణ్ తేజ్ సందర్శించారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వరుణ్ తేజ్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ



సందర్భంగా ఆలయంలో వరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని వరుణ్ తేజ్ తెలిపారు. కాగా, వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన చిత్రం మట్కా . పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. థియేటర్స్‌లోకి వచ్చి నెలరోజులు కూడా కాకుండానే ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.



## పుష్ప-2 టికెట్ పెంపునకు
# ఏపీ ప్రభుత్వం అనుమతి

### 17 వరకు వర్తించనున్న పెంచిన ధరలు

అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప-2 సినిమా ఈనెల 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఇందులో భాగంగా ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం టికెట్ ధరలను పెంచగా అదేబాటలో ఏపీ ప్రభుత్వం కూడా పుష్ప-2కు ధరల పెంపునకు అనుమతిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటలకు బెనిఫిట్ షోతో పాటు, అర్ధరాత్రి 1 గంట షోలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రెండు బెనిఫిట్ షోలకుగాను ఏపీ వ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్‌లలో ఏదైనా సరే టికెట్ ధర రూ. 800గా నిర్ణయించింది. ఈ ధరకు జీఎస్టీ అధనంగా ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిసెంబర్ 5న ఆరు షోలకు అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్‌లలో లోయర్‌క్లాస్ రూ.100, అప్పర్ క్లాస్ రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచారు. ఇక్కడ కూడా జీఎస్టీతో కలిపి టికెట్లు కొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ధరలు అన్నీ కూడా ప్రస్తుతం ఉన్న టికెట్ ధరలకు అదనంగా యాడ్ అవుతుందని, డిసెంబర 17 వరకు మాత్రమే పెంచిన ధరలు వర్తిస్తాయని ఏపీ సర్కార్ వెల్లడించింది.

# రిచ్ అనుకోను

సౌత్‌లో హీరోయిన్‌గా పరిచయం అయ్యి ప్రస్తుతం బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని వరుసగా సినిమాలు చేస్తున్న ముద్దుగుమ్మ తాప్సి. బాలీవుడ్‌లో మొదట లేడీ ఓరియంటెడ్ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చిన తాప్సి ఇప్పుడు హీరోలకు జోడీగా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్‌తో కలిసి డుంకీ సినిమాలో నటించడం ద్వారా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తూ, స్కిన్ షో కి కాస్త దూరంగా ఉంటున్న తాప్సి ముందు ముందు మరిన్ని మంచి హిందీ సినిమాలతో వస్తానంటోంది. రెగ్యులర్‌గా ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే తాప్సి ఇటీవల వారసుల విషయంలో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. తాను కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడ్డాను అని, వారసులకు దక్కినంత ఈజీగా ఆఫర్లు బయటి నుంచి వచ్చిన వారికి ఆఫర్లు లభించవు అంటూ చెప్పుకొచ్చింది. ఇప్పటకీ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ఉన్న ఈ అమ్మడు ముందు ముందు సౌత్ సినిమాలోనూ నటించాలని భావిస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. తెలుగులో ఈమె సినిమాలు చేయక చాలా కాలం అయింది. మంచి ఆఫర్లు వస్తే నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాప్సి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, కానీ పేద వాడిగా చావడం నీ తప్పు అంటూ చాలా మంది ఆర్థిక సలహాలు ఇచ్చే వారు, పెద్ద వారు చెబుతూ ఉంటారు. కానీ తాప్సి మాత్రం తాను రిచ్‌గా చనిపోవాలని కోరుకోవడం లేదు. కానీ ఉన్నంత కాలం చాలా రిచ్‌గా ఉండాలని మాత్రం ఆమె కోరుకుంటుంది. అంటే తాను సంపాదించింది తన తర్వాత తరాలకు కాకుండా, తానే రిచ్ గా జీవితాన్ని అనుభవించాలని భావిస్తుంది. అందుకోసం ఆమె ఉన్నంత కాలం చాలా సంతోషంగా, సుఖంగా ఉండటం కోసం భారీగా ఖర్చు చేయాలని అనుకుంటుందట.






# పుష్ప-3 కూడా ఉందా..?

పాన్ ఇండియా మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసిన తెలుగు ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది అల్లు అర్జున్ నటించిన పుష్ప. ఈ చిత్రం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో ఫ్రాంఛైజీగా వస్తోండగా.. ఇప్పటికే పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. తాజాగా పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే సీక్వెల్ విడుదలకు ముందే పుష్ప 3పై ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. మీరు మీ హీరోను నాకోసం ఇంకో మూడేళ్లు ఇవ్వగలిగే అవకాశ ముందా..? అని అడగండి. ఉందంటే ఆ తర్వాత పుష్ప 3 చేస్తానంటూ ఇప్పటికే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ చేశాడు సుకుమార్. ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది బన్నీ టీం. త్రీక్వెల్ పుష్ప 3 ది ర్యాంపేజ్ టైటిల్‌తో రాబోతుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టూడియోలో సుకుమార్ టీం బ్యాక్ డ్రాప్‌లో స్క్రీన్‌పై టైటిల్ లుక్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. సీక్వెల్ ఎండింగ్‌లో పుష్ప 3 టీజర్ కూడా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇంకేంటి మరి మూవీ లవర్స్‌లో పుష్ప రాజ్ మేనియా మరికొన్నేళ్లపాటు పదిలంగా ఉండబోతున్నట్టు తాజా అప్‌డేట్ క్లారిటీ ఇచ్చేస్తుంది.

## శివాజీగా కాంతార హీరో
# రిషబ్‌శెట్టి

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి. ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.





## ప్రాజెక్ట్ జైలర్ 2.....
# వర్క్‌మోడ్‌లో ఇళయరాజా

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్‌తో చేయబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2. ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవా ఇక జైలర్ 2 చిత్రీకరణలో కూడా పాల్గొనబోతున్నాడు. తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమో రాబోతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో రజినీకాంత్ ఇళయరాజాతో కలిసి దిగిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా ప్రోమో షూట్ కోసం ఈవీపీ ఫిలిం సిటీకి వెళ్తుండగా ఈ ఫొటో దిగారు. బర్త్ డేన కూలీ న్యూ లుక్ పోస్టర్ కూడా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించగా.. సీక్వెల్‌లోని పాత్రలపై క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో చేస్తున్న కూలీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# వీరమల్లులో పవన్ బిజీబిజీ

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్.



ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి ఫొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com